

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## జిల్లా ఇన్‌చార్జి, కార్మికశాఖ మంత్రి వివేక్‌వెంకటస్వామికి సత్కారం



మంత్రిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్

**సిద్దిపేట అర్బన్, జూలై 9, ప్రభాతవార్త:** కార్మికశాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్‌వెంకట స్వామినికాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టణ అధ్యక్షుడు జి.శ్రీనివాస్ హైదారాబాద్‌లో బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కారించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని సూచించినట్లు శ్రీనివాస్ తెలిపారు.

## పేదల ఆరోగ్యానికి సిఎంఆర్ఎఫ్ భరోసా : ఎమ్మెల్యే

**నర్సాపూర్ జూలై 9, ప్రభాతవార్త:** పేద ప్రజల ఆరోగ్యానికి సీఎంఆర్ఎఫ్ ఎంతో భరోసానిస్తుందని ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాదులోని మాదాపూర్‌లోగల ఆమె నివాసంలో నియోజకవర్గంలోని పలువురి లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. నర్సాపూర్ మండలానికి చెందిన టి మహేశ్వరికి 39 వేలు, అంబేద్కర్ కాలనీకి చెందిన గుమ్మడిదల ప్రభాకర్‌కు 30 వేల రూపాయల చెక్కును, శివ్వంపేట మండలం లచ్చిరెడ్డిగూడెంకు చెందిన భూషబోయిని పూజితకు 25,500, పిల్లుట్ల గ్రామానికి చెందిన మాడవత్ సోనీకి 25,500, గొట్టిముక్కులకు చెందిన సింగిరెడ్డి శ్రీనివాసరెడ్డికి 42 వేల చెక్కును లబ్దిదారుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సునీతా రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ మేరకు ప్రతి ఒక్క లబ్దిదారుడు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఎమ్మెల్యే సునీతా రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ఈటూరి శివకుమార్, పంబళ్ల బిక్షపతి, ఏనుగు అశోక్ రెడ్డి, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, యువ నాయకులు సుదీప్, గోవర్ధన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,శైలేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



రుక్మిణిపాండురంగ స్వామిని దర్శించుకుంటున్న మంత్రి దామోదర్

## రుక్మిణి పాండురంగ ఆలయాభివృద్ధికి కృషి

### -మంత్రి దామోదర్ రాజనర్సింహా

**చౌటకూరు, జూలై 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెంకటకిష్టాపూర్ గ్రామంలో వెలిసిన రుక్మిణి పాండురంగ స్వామి ఆలయాన్ని బుధవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహా దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని మంత్రి తన కుమార్తె త్రిష, అల్లుడ మణికంఠతో కలిసి ఆలయాన్ని దర్శించుకున్నారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని బుధవారం రుక్మిణి పాండురంగ స్వామి కళ్యాణోత్సవం వైభవంగా కొనసాగింది. ఆలయానికి ఎదురుగా ఉన్న పురాతన కోనేరుకు మరమ్మతులు చేయించాలని భక్తులు కోరగా మంత్రి పురాతన కోనేరును పరిశీలించారు. ఆలయాభివృద్ధికి దేవాదాయ శాఖ అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. ఉత్సవాలను పురస్కరించుకుని పలువురు నిరుపేదలకు ఆర్థిక సహాయం అందచేశారు. కార్యక్రమంలో జోగిపేట వ్యవసాయ డివిజన్ ఆత్మ కమిటి చైర్మన్ మల్లారెడ్డి, చౌటకూరు, పుల్‌కల్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నత్తి దశరథ్, దుర్గారెడ్డి, నాయకులు ఈశ్వర్‌గౌడ్, గుండన్నోల్ల శ్రీనివాస్‌రెడ్డి, రాజశేఖర్, సరాఫ్‌పల్లి రామచంద్రారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, బోడపట్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నీమ్జ్ భూసేకరణ వేగవంతం చేయాలి

### -అధికారులకు కలెక్టర్ ఆదేశం



నీమ్జ్ భూసేకరణపై సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

**జహీరాబాద్, జూలై 9, ప్రభాతవార్త:** జహీరాబాద్ నియోజకవర్గంలో ఏర్పాటు అవుతున్న నీమ్జ్‌క సంబంధించిన భూసేకరణ వేగవంతం చేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అధికారులను ఆదేశించారు బుధవారం పట్టణంలోని ఆర్‌డిఓ కార్యాలయంలో నీమ్జ్ ప్రత్యేక అధికారి రాజు, ఆర్‌డిఓ రాంరెడ్డి, రెవిన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీమ్జ్ ప్రాజెక్టు మొదటి ఫేస్‌కు అవసరమైన భూమిని సేకరించాల్సి ఉందని, త్వరిగ గతిని భూమిని సేకరించాలన్నారు. ఫేజ్-1లో 3240 ఎకరాలు భూమి అవసరం కాగా ఇప్పటివరకు 2888 ఎకరాలు భూమిని మాత్రమే సేకరించారన్నారు. భూ నిర్వాసితులతో సన్నిహితంగా ఉంటూ సమస్యలను పరిష్కరించి భూ సేకరణ పూర్తి చేయాలని సూచించారు. నీమ్జ్‌తో ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. భూముల విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలన్నారు.

**ఆయిల్ ఫామ్‌ను సాగు చేద్దాం...**

**జహీరాబాద్, జూలై 9, ప్రభాతవార్త:** ఆయిల్ ఫామ్‌ను సాగు చేసుకుంటే ప్రభుత్వం అందించే రాయితీలను అందుకోవడంతో పాటు పంట మార్పిడితో సాగు చేసిన పంటల అధిక దిగుబడి సాధించుకుని ఆర్థికంగా స్థిరపడవచ్చని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. బుధవారం మండల పరిధిలోని గోవింద్‌పూర్‌లో రైతు నాగిశెట్టి రాథోడ్ పొలంలో జిల్లా ఉద్యాన శాఖ, పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై పొలంలో మొక్కలు నాటి రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. జిల్లాలో 3750 ఎకరాల్లో పంట సాగుకు ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించిందని, ఇప్పటి వరకు200 ఎకరాల్లో మొక్కలు నాటడం పూర్తయిందన్నారు. ఆయిల్ ఫామ్ సాగుకు వాతావరణం, రైతులు పంట మార్పిడికి సంబంధించి ఆయిల్ ఫామ్ పంటను సాగు చేసుకుంటే దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయం అందుకుంటారన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఓ రామ్‌రెడ్డి, ఉద్యానశాఖ, పట్టుపరిశ్రమ అధికారి పి సోమేశ్వర రావు, అధికారి పండరి, తహసీల్దార్ దశరథ్, గోద్రేజ్ ఆగ్రోవేట్ సంస్థ ప్రతినిధులు కొండలరావు, వెంకటేశ్వర్లు, డ్రిప్ కంపెనీ అధికారులు పాల్గొన్నారు.

**కెజిబివి మైనార్టీ బాలికల పాఠశాలను తనిఖీ...**

**జహీరాబాద్, జూలై 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని హోతి(కె) గ్రామంలోని కస్తూర్బా గాంధ బాలికల మైనార్టీ పాఠశాలను బుధవారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను, ఉపాధ్యాయుల హాజరు పట్టికను, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు. పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తువులు అందాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంట గదిని, పరిసరాల పరిశుభ్రతను కలెక్టర్ పరిశీలించారు. మెనును అనుసరించి విద్యార్థులకు భోజనం అందించాలని బాధ్యులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్‌డిఓ రాంరెడ్డి, తహసీల్దార్ పి దశరథ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

**మెదక్ ఎంపి రఘునందన్‌రావును కలిసిన ఈర్ల రాజు**

**అమీన్‌పూర్, జూలై 9 ప్రభాతవార్త :** మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్‌రావుని బీజేపీ మండల అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్ బుధవారం తన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా రఘునందన్‌రావు ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. అదే సమయంలో పటాన్‌చెరు నియోజకవర్గంలోని కీలక సమస్యలు,అభివృద్ధి లోపాలు తదితర అంశాలపై రఘునందన్ రావు తో ఈర్ల రాజుముదిరాజ్ విస్తృతంగా చర్చించారు. స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు పార్లమెంట్ స్థాయిలో కృషిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



ఎంపీ రఘునందన్ రావు తో మాట్లాడుతున్న ఈర్ల రాజు

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు త్వరగా ఇళ్లు నిర్మించుకోవాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి



ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్దిదారులు త్వరగా ఇంటి నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హైమావతి సూచించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని 37వ, 20వార్డులలో బుధవారం ఆమె పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనితీరును పరిశీలించారు. 37వ వార్డులో జిల్లా అదనపు కలెక్టర్ గరిమాఅగ్రవాల్, ఆర్డీఓ సదానందం, కౌన్సిలర్ సాకి బాల్‌లక్ష్మీఆనంద్‌తో కలిసి పర్యటించి వార్డులో మార్కింగ్ చేసి బెస్మెంట్ స్థాయిలో ఉన్న పలువురి ఇళ్లను పరిశీలించారు.ఇళ్లు మంజూరై నిర్దేశిత 400 ఫీట్లకన్నా తక్కువ స్థలం మాత్రమే ఉన్న లబ్దిదారులు తమకు ఇల్లు కట్టుకోవడానికి అనుమతి ఇవ్వాలని వారి స్థలాలను చూపించి కలెక్టర్‌ను కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హైమావతి తండా ఎల్లుబాయి ఇంటి నిర్మాణానికి కలెక్టర్ స్వయంగా భూమి పూజ చేసి ఇంటి నిర్మాణం పనులు ప్రారంభించారు. ఇంటి నిర్మాణం పూర్తి చేసుకుంటే రూ.5 లక్షల అందించడం జరుగుతుందని లబ్దిదారులకు సూచించారు. 400 నుంచి 600 స్క్వేర్ ఫీట్స్ వరకు మాత్రమే ఇల్లు నిర్మించుకోవాలని ఎక్కువ కట్టుకున్న తక్కువ కట్టుకున్న డబ్బులు రావాన్నారు. 400 స్క్వేర్ ఫీట్స్ వరకు చాలా మందికి స్థలాలు లేవని లబ్దిదారులను విజ్ఞప్తి మేరకు ప్రభుత్వానికి సమస్యను వివరిస్తానని తెలిపారు. అనంతరంన20 వార్డులో అమె పర్యటించారు. కార్యక్రమంలో కమిషన్ అశ్రిత్‌కుమార్, వార్డు ఆఫీసర్ సుమతి, హౌసింగ్ డిఇ శంకరఖ, తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

**నేను ఒకప్పుడు టీచర్‌నే...**

విద్యార్థులను సొంత పిల్లలుగా భావించి విద్యాబుద్దులు నేర్పాలని మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించి ఆరోగ్యంగా ఎదిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ హైమావతి ఉపాధ్యాయులకు సూచించారు.తొగుటలో ఆమె పర్యటించి ఇందిరమ్మ ఇళ్లకు మార్కింగ్, నిర్మాణ ప్రగతిని పరిశీలించారు. అనంతరం తొగుట జిల్లా పరిషత్ హైస్కూల్‌ను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం కాకుండా ఒక కూర, గుడ్డు మాత్రమే ఉండడంతో అమె అగ్రహం వ్యక్తం చేసి వివరాలను డిఈవోకు పంపించాలని ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డిని ఆదేశించారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని నేను మళ్లీ వస్తానని మెనూ ప్రకారం భోజనం లేకుంటే చర్యలుతప్పవని హెచ్చరించారు. ఆమె వెంట తహశీల్దార్ శ్రీకాంత్, ఎంఈవో నర్సయ్య, హెచ్‌ఎం ఉపేందర్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న అడిషనల్ సీఈవో కాత్యాయని ఐఏఎస్, అడిషనల్ డిఆర్‌డిఓ సరస్వతి, ఎంపిడివో మధులత తదితరులు

## మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ సంకల్పం

### తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ అడిషనల్ సీఈవో కాత్యాయని

**నర్సాపూర్ జూలై 9, ప్రభాతవార్త:** మహిళా సంఘాల ద్వారా కోటిమంది మహిళలని కోటీశ్వరులుగా చేయడమే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమని తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ అడిషనల్ సీఈవో కాత్యాయని ఐఏఎస్ అన్నారు. బుధవారం ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా నారాయణపూర్, లింగాపూర్ గ్రామైక్య సంఘాల అధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె నారాయణపూర్, లింగాపూర్ గ్రామైఖ్య సంఘాల సభ్యులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళా సంఘాలను ఏర్పాటు చేసి 25 సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్భంగా ఈ ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ సీఈవో సంఘాల్లో చేరి పేదరికం జయించిన ఉత్తమ సంఘాల సభ్యులు నారాయణపూర్ కు చెందిన పి అనిత, జరుపుల పద్మ, అయ్యంగారి కవిత, లింగాపూర్‌కు చెందిన చండీ రాజేశ్వరి, అమృతమ్మ, బోయిని లక్ష్మీలతో ఆమె మాట్లాడారు. మహిళా సంఘంలో చేరకమందు నీ జీవన విధానం ఆర్థిక స్తోమత ఏ విధంగా ఉందని తెలుసుకున్నారు. మహిళా సంఘాల్లో 15 సంవత్సరాల నుండి 17 సంవత్సరాల కిశోర బాలికలతో సంఘాలు ఏర్పాటు చేయాలని, దివ్యాంగులను, 60 సంవత్సరాల వయసు గల వారిని సైతం సంఘాల్లో చేర్పించుకోవాలని సూచించారు. సంఘాల్లో చేరి ఆర్థికంగా ఎదిగి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆమె అన్నారు. అనంతరం అడిషనల్ డిఆర్‌డిఓ సరస్వతి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామాల్లో గల సంఘాల్లో కిశోర బాలికలు, దివ్యాంగులు వృద్ధులతో కొత్త సంఘాలను చేస్తామని హామీ ఇచ్చారు. ఎంపీడీవో మధులత మాట్లాడుతూ మహిళా సంఘాలు పరిశుభ్రతలో భాగంగా తడి చెత్త పొడి చెత్త వేరు చేస్తూ సామాజిక అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని తెలియజేశారు. ఏపిఎం గౌరీశంకర్ మాట్లాడుతూ మండల సమాఖ్య ఆధ్వర్యంలో జీవనోపాదులపై వివిధ కుటీర పరిశ్రమలపై శిక్షణను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సీఈవో సెర్ప్ కాత్యాయని తో పాటు అదనం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సరస్వతి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధులత, ఏపిఎం మార్గం గౌరీ శంకర్, డీఎంజీ దత్తు, కార్యదర్శులు షేకులు,అనిత,సీసీలు భాగ్య, రవీందర్, దేవి సింగ్ ప్రవీణ, సమత, ఆంజనేయులు, సిఏలు మాధవి, అనురాధ మండల సమాఖ్య అధ్యక్షురాలు సుమలత, గ్రామైక సంఘం అధ్యక్షురాలు జ్యోతి,కవితమరియు సంఘాల సభ్యులు పాల్గొన్నారు




మాట్లాడుతున్న రాజయ్య

## లేబర్ కోడ్‌లు రద్దు చేయకపోతే తరిమికొడతాం

### సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు రాజయ్య

**జిన్నారం, జూలై 9,ప్రభాతవార్త:** నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయకపోతే కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి తీరుతామని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య మోదీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా పటాన్‌చెరు పారిశ్రామికప్రాంతంలో బంద్ సంపూర్ణమయింది. పరిశ్రమలన్ని మూతపడ్డాయి. కార్మికులంతా ఒకటే నినాదంతో కదం తొక్కారు. ర్యాలీలు సభలలో భారీగా పాల్గొన్నారు. వందశాతం కార్మిక వర్గం సమ్మెలో పాల్గొనడంతో పారిశ్రామిక ప్రాంతంలో ఉత్పత్తికి బ్రేకులు పడ్డాయి. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ... కార్మికులకు అన్యాయం చేస్తూ లేబర్ కోడ్లను అమలు చేయాలని చూస్తున్న మోడి ఖబర్దార్ కార్మిక లోకం దేశవ్యాప్తంగా కదిలింది. సంఘటితమై పోరాటాల్లోకి వచ్చిందని అన్నారు. కార్పోరేట్ శక్తులు, పెట్టుబడిదారులకు ఊడిగం చేసేందుకే ప్రజలు బిజెపికి అధికారం కట్టబెట్టారా అని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గం పొట్టగొట్టే విధంగా కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లు తీసుకురావాలనుకోవడం మోడీ దుర్మార్గమైన చర్య అని ఆయన అభివర్ణించారు. దేశవ్యాప్తంగా కార్మిక లోకం లేబర్‌కోడ్ల రద్దు కోసం సమ్మె చేస్తుంటే ఆర్ఎస్ఎస్, బిఎంఎస్ లాంటి సంస్థలు కార్మిక సంఘాలు రాజకీయం చేస్తున్నాయని ఎద్దేవ చేయడం సిగ్గుగా ఉందన్నారు. కార్మికులతోపాటు రైతాంగానికి తీరని అన్యాయం చేస్తూ నల్ల చట్టాలు తెచ్చిన మోడీ మెడలు వంచి పోరాడిన ఫలితంగానే రైతు వ్యతిరేక చట్టాల విషయంలో మోదీ వెనక్కి తగ్గాడని స్పష్టం చేశారు. రాబోయే కాలంలో మరింత సమరశీలంగా పోరాడడం ద్వారా మాత్రమే లేబర్ కోడ్లను రద్దు చేయించుకోగలమన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పాండు రంగారెడ్డి, మాణిక్యం, వాజీద్‌అలీ, నాగేశ్వర్‌రావు, శ్రీధర్,రామకృష్ణ, హరినాథ్, సోమన్న, సంతోష్, రోషన్, రాంరెడ్డి, మూర్తి, సురేష్, కార్మికులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన అవసరం

**చిన్నశంకరంపేట, జూలై 9,ప్రభాతవార్త:**

విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన అవసరం అని ప్లాన్ ఇండియా ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ రాహుల్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని ధర్పల్లి, మడూర్, గవ్వలపల్లి, చిన్నశంకరంపేట, చందంపేట, సూరారం,రుద్రారంలోని తదితర గ్రామాల్లో ప్లాన్ ఇండియా వారి ఆధ్వర్యంలో పాఠశాలల విద్యార్థులకు జిల్లా స్త్రీ,శిశు సంక్షేమ, బాలల సంరక్షణ శాఖల సంయుక్తంగా మొబైల్ వాహనం ద్వారా బాలల సంరక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ వాని కుమార్, విఠల్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సంధ్య, అంజమ్మ, షీ టీం, వుమెన్ ఎంపవర్‌మెంట్ హబ్ సిబ్బంది, అంగన్‌వాడి టీచర్లు, ప్రాజెక్టు ఆఫీసర్ వెంకటేశ్వర్లు, మంజూల, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలు

### మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



మెదక్ కలెక్టరేట్లో మహిళాశక్తి విజయోత్సవ సంబరాలు ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ యం.నగేష్

**సంగారెడ్డి బ్యూరో, జూలై 9, ప్రభాతవార్త :**

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళల చేత.. మహిళలకు నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలు జిల్లాలో ఘనంగా ప్రారంభమయ్యాయి అని అదనపు కలెక్టర్ యం.నగేష్ తెలిపారు. బుధవారం సమీకృత కలెక్టరేట్లో ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాల మొదటి రోజులో భాగంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు, మహిళా సంఘ సభ్యులతో కలిసి అదనపు కలెక్టర్ నగేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపుకలెక్టర్ మాట్లాడుతూ విజయోత్సవ సంబరాల ఆవశ్యకత అలాగే నిర్వహణ గురించి దిశానిర్దేశం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం కోటి మహిళల్ని కోటీశ్వరులుగా చేయాలన్న సంకల్పంలో భాగంగా... స్వయం సహాయక సంఘాల మహిళలను అన్ని అంశాల్లో సాధికారతపరచడానికి అలాగే స్వయం సహాయక సంఘాల సభ్యులను కోటీశ్వరులుగా మార్చడానికి అనేక జీవనోపాధి కార్యకలాపాలను అమలు చేయడానికి ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించదన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఇందిర మహిళా శక్తి సంబరాలలో, ఆటపాటలతో విస్తృత ప్రచారం నిర్వహిస్తారని చెప్పారు. ఇందులో భాగంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణాలను అందిస్తూ వివిధ యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా లబ్దిపొందిన మహిళలను ఆదర్శంగా తీసుకోని, జిల్లాలోని అన్ని సంఘాల మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. ఈ ఉద్దేశంతోనే జరగనున్న ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలు జిల్లాలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం 9వ తేదీన గ్రామ స్థాయిలో సమావేశాలను ఏర్పరిచి, సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ నెల 09 నుండి 11 వ తేదీవరకు జరిగే ఈ సంబరాల్లో మెదక్, నర్సాపూర్ నియోజకవర్గ వారీగా వడ్డీ లేని రుణాలు, ప్రమాద భీమా, లోన్ భీమా కి సంబందించిన చెక్కుల పంపిణి, కళాజాత ద్వారా అవగాహన కార్యక్రమాలు ఉంటాయన్నారు.. ఈ సంబరాల్లో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా లబ్ది పొందిన మహిళలు తమ విజయాలను తోటి మహిళలతో పంచుకోవాలని, స్వయం సహాయక సభ్యులు ఆదర్శం గా తీసుకోని ఆర్థిక స్వాలంబన వైపు అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం యాదయ్య, అడల్ట్ ఎడ్యుకేషన్ జిల్లా అధికారి మురళి, ఏ పి ఎమ్ వెంకటస్వామి, టీ.ఎం.సీ మెప్మా సునీత, స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.



రామాయంపేటలో ఎబివిపి జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

## ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు

**రామాయంపేట మున్సిపాలిటీ, జూలై 9, ప్రభాతవార్త :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ఏబీవీపీ 77 వ ఆవిర్భావ దినోత్సవ, జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు ర్యాలీతో ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వివేకానంద విగ్రహం వద్ద జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు బండారి ప్రశాంత్ మాట్లాడుతూ, కేవలం 5 మందితో మొదలై జాతీయవాద భావాలతో, విద్యార్థుల సమస్యలపైన నిరంతరం పోరాటం చేస్తూ ఈ రోజు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా ఆవిర్భవించిన "అఖిల భారతీయ విద్యార్థి పరిషత్" 77వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జ్ఞానం ! శీలం !! ఏకత !!!...పరిషత్ ప్రత్యేకత.. అంటూ క్షణం క్షణం మా కణం కణం... భారతమాతకే సమర్పణం... జనంలోని జ్యోతులం....జాతికొరకు వెలుగుదాం... అంటూ దేశంలో విద్యార్థి సమస్యలే కాకుండా, విపత్తులు సంబవించినప్పుడు కూడా ముందుంటూ, దేశ పునరనిర్మాణంలో భాగస్వామ్యం అవుతున్న ఏకైక విద్యార్థి సంస్థ "అఖిల భారతీయ విద్యార్థి పరిషత్" అన్నారు. అలాగే విద్యార్థి పరిషత్ ఆవిర్భావం రోజునే జాతీయ విద్యార్థి దినోత్సవంగా జరుపుకుంటాం అని తెలిపారు. పూర్వ, ప్రస్తుత విద్యార్థి పరిషత్ సభ్యులకు జాతీయవాద విద్యార్థి కుటుంబ సభ్యులకు 77వ "అఖిల భారతీయ విద్యార్థి పరిషత్" ఆవిర్భావ దినోత్సవం మరియు "జాతీయ విద్యార్థి దినోత్సవ" శుభాకాంక్షలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి అర్జున్ అయోధ్య, ఎస్ ఎఫ్ డి కన్వీనర్ దీక్షిత్, కన్వీనర్ ఎస్ ఎఫ్ ఎస్ కన్వీనర్ ఆదర్శ్, కార్యకర్తలు చందు, కుమార్, ఫయాజ్, సాయి కృష్ణ, అనిల్, విష్ణు, పూర్వ కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : డిపిఎం ప్రకాష్**

**జగదేవ్‌పూర్, జూలై 9 (ప్రభాతవార్త):** మహిళలు అన్ని రంగాలలో రాణించాలని డిపిఎం ప్రకాష్ అన్నారు. జగదేవ్‌పూర్‌లో బుధవారం మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మహిళలకు కళాజాత ద్వారా వారి హక్కులు, మహిళల అభివృద్ధికి అనుసరించాల్సిన విధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిపిఎం ప్రకాష్, ఏపిఎం కిరణ్‌కుమార్‌లు మాట్లాడుతూ మహిళా సంఘాలు అన్ని రంగాలలో రాణించాలని, పొదుపుతో పాటు ఆర్థికాభివృద్ధి సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు, సిసిలు బాలస్వామి, దేవరాజ్, బాబు, రమేష్‌రెడ్డి, అనురాధ, అంజమ్మ, చంద్రకళ, రవి, వివిధ గ్రామాల మహిళా సంఘాల అధ్యక్షురాళ్లు, వివోఏలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య

**మునిపల్లి, జూలై 9(ప్రభాతవార్త):** పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మునిపల్లి మండలం తాటిపల్లిలో జరిగింది. ఎస్సై రాజేష్‌నాయక్ కథనం ప్రకారం... గ్రామానికి చెందిన గొల్ల విజయకుమార్(19) ఉదయం పొలంకి వెళ్లి సాయంత్రం వరకు తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు పొలం వద్దకు వెళ్లి చూడగా అక్కడ పురుగుల మందు తాగి అస్మారక స్థితిలో పడి వుండటంతో 108 అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం సదాశివపేట తరలించారు.అనంతరం మెరుగైన చికిత్స కోసం సికింద్రబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడన్నారు. మృతుడి ఎంఆర్ఎఫ్‌లో కంట్రాక్టు కూలీగా పనిచేస్తున్నాడన్నారు. మృతుడి అన్న కనకయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

**ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య**

**నాగల్‌గిద్ద, జూలై 9, ప్రభాతవార్త:** పైల్స్ వ్యాధితో అవస్థలు పడుతూ జీవితంపై విరక్తి చెందిన యువకుడు చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని కిషన్‌నాయక్ తండాలో బుధవారం జరిగింది. ఎస్ఐ సాయిలు కథనం ప్రకారం...కిషన్ నాయక్ తండాకు చెందిన ప్రకాష్ రాథోడ్(36) పైల్స్ వ్యాధితో అవస్థలు పడుతూ మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెందిన గ్రామ శివారులో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. మృతుడి భార్య పార్వతి బాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయిలు వివరించారు.

**ఇద్దరు వివాహితులు అదృశ్యం**

**రామాయంపేట మున్సిపాలిటీ, జూలై 9, ప్రభాతవార్త :** రామాయంపేట మున్సిపాలిటీలో ఇద్దరు వివాహితురాళ్లు అదృశ్య అయినట్లు ఎస్ఐ బాలరాజు తెలిపారు. స్థానిక రెడ్డి కాలనీలో నివాసం ఉంటున్న అక్కల హనుమాన్ ఫిర్యాదు చేశారన్నారు. జూలై 8 మంగళవారం రాత్రి 10 గంటల సమయంలో ఇంట్లో అందరూ భోజనం చేసి నిద్రపోయారు. కాగా బుధవారం ఉదయం 5.30 గంటలకు నిద్ర లేచి చూసేసరికి తన భార్య అక్కల అరుణ(27), తమ్ముడు బాలకృష్ణ భార్య అగు అక్కల(26) కనిపించలేదన్నారు.వారి గురించి చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికినా ఆచూకీ తెలియలేదని, ఇద్దరి ఫోన్లు ఇంట్లోనే ఉన్నాయన్నారు. వీరిద్దరూ తమమధ్యగల చిన్న న్న గొడవల కారణంగా వెళ్ళిపోయినట్టు అనుమానం ఉందని, ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

**గంజాయి ఇతర మత్తు పదార్థాలపై పటిష్టమైన నిఘా**

**కోహెడ, జూలై 9,ప్రభాతవార్త :** గంజాయి ఇతర మత్తుపదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటుచేసినట్లు ఎస్ఐ అభిలాష్ అన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల నివారణలో భాగంగా బుధవారం సీపీ డాక్టర్ అనురాధ ఆదేశాల మేరకు కోహెడ మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాలలో నార్కటిక్స్ డాగ్స్‌తో అనుమానస్పద ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత తాత్కాలిక అనందం కోసం గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలై బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకొవద్దన్నారు.గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు ఎవరైనా కలిగి ఉన్న సరఫరా చేసిన సేవించిన వెంటనే డయల్ 100 లేదా యాంటీ నార్కటిక్స్ బ్యూరోటోల్ ఫ్రీ నంబరు 1908కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నార్కటిక్స్ డాగ్స్‌తో తనిఖీలు చేస్తున్న దృశ్యం



సమ్మె నిర్వహిస్తున్న దృశ్యం

## కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

**పాపన్నపేట, జూలై 9, ప్రభాతవార్త :** సమస్యల సాధనే లక్ష్యం సీఐటీయూ మండల కార్యదర్శి అనురాధ దేశంలో కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేసి పెంచిన పనిగంటలను తగ్గించి పనిభారం తగ్గించాలని సిఐటీయూ మండల కార్యదర్శి అనురాధ డిమాండ్ చేశారు. బుధవారం పాపన్నపేట తహసీల్దార్ కార్యాలయంముందు మెదక్, బొడ్మత్‌పల్లి ప్రధాన రహదారిపై ఆశలు, అంగన్వాడి టీచర్లు సార్వత్రిక సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికులపై పని భారం మోపేందుకు కుట్రలు చేస్తూ కార్మిక వ్యతిరేక నాలుగు చట్టాలను తెచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారని. వెంటనే నల్లచట్టాలను రద్దు చేసి 29వ కార్మిక చట్టాన్ని అమలు చేయాలని. ఆశలకు 26వేల వేతనం, పెన్షన్ సౌకర్యం, సామాన్య భద్రత కల్పించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో యాదమ్మ, స్వరూప, భవాని, సాయమ్మ, పరమేశ్వరి, సావిత్రి, సబిత, కేశమ్మ, పుష్పలత, లలిత, ప్రమీల వివిధ గ్రామాల ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

### సిఐటియు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ..



కార్మికులతో ఊరేగింపు నిర్వహిస్తున నాయకులు

**గుమ్మడిదల జూలై 9(ప్రభాతవార్త) :** కార్మిక కర్షక వ్యతిరేక 4 లేబర్ కోడ్లలను రద్దు చేయాలని సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం పరిశ్రమల బంద్ పాక్షికం మండల వ్యాప్తంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జి శ్రీధర్ రావు మండల సిపిఎం పార్టీ కార్యదర్శి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రావు మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక కర్షక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు గత కార్మిక వర్గం ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్నటువంటి హక్కులను కేంద్ర ప్రభుత్వం పాలరాస్తుందని హెచ్చరించారు. సామాన్య ప్రజల హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పోరాటాలతోనే సాధ్యం అవుతుందన్నారు. కార్యక్రమంలో న్యూలాండ్ పరిశ్రమ సిఐటియు యూనియన్ జనరల్ సెక్రెటరీ వెంకటేష్ గౌడ్, బి రవి, ఎస్ దేవేందర్, డి హుస్సేన్, బి గోపాల్ రెడ్డి, ఏ కృష్ణయ్య, వివిధ కార్మికుల కర్షకులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కడారి నాగరాజు



నర్సాపూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు

**నర్సాపూర్ జూలై 9, ప్రభాతవార్త:** కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలనీ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు డిమాండ్ చేశారు. దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా నర్సాపూర్‌లో బుధవారం భారీ ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా కడారి నాగరాజు మాట్లాడుతూ, బేషరతుగా మోడీ బీజేపీ ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్‌లు రద్దు చేసి కార్మిక చట్టాలను అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే, మోడీ ప్రభుత్వానికి తొత్తుగా పనిగంటలు పెంచుతు జీవో నంబర్ 282 తీసుకురావడం దూర్మార్గమని మండిపడారు. కనీసవేతనం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 26000 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత, ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద త్తున్న ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు నందం, సీఐటీయూ నాయకులు అన్నపూర్ణ, షకూర్, లింగం, రాములు, లక్ష్మీనారాయణ, నర్సింలు, చంద్రయ్య, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ విధానాలను విడనాడాలి




పరిశ్రమ ముందు నిరసన తెలుపుతున్న సిఐటియూ నాయకులు

**చిన్నశంకరంపేట, జూలై 9, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ విధానాలను విడనాడలని సిఐటియూ నాయకులు అన్నారు. కేంద్ర ప్రభుత్వం సవరించిన కార్మిక చట్టాలను నిరసనిస్తూ బుధవారం నాడు చిన్నశంకరంపేటలో మెదక్-చేగుంట ప్రధాన రహదారిపై కార్మికులు, ఆశా వర్కర్లు, ఖాజాపూర్‌లో కావేరి పరిశ్రమ ముందు కార్మికులు బుధవారం నిరసన వ్యక్తం చేశారు. మండలంలో నిర్వహించిన సమ్మెలో వారు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజలపై తీవ్ర ఆర్థిక భారాన్ని మోపుతుందని ధ్వజమెత్తారు. కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసేందుకు నాలుగు రకాల లేబర్ కోడ్‌లను సిద్ధం చేసిందని వారు ఆరోపించారు. ఆందోళనలో పలు కార్మిక సంఘాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

### దౌల్తాబాద్ పూర్వ పంచాయతీ కార్యదర్శి బాలరాజ్ సస్పెన్షన్

**హత్నూర, జులై 9, ప్రభాతవార్త :** దౌల్తాబాద్ గ్రామ పంచాయతీ పూర్వ పంచాయతీ కార్యదర్శి పల్లె బాలరాజ్‌ను సస్పెండ్ చేస్తూ డీపీవో ఉత్తర్వులు జారీచేసినట్లు హత్నూర ఏంపిడిఓ శంకర్ తెలిపారు. దౌల్తాబాద్ పంచాయతీ కార్యదర్శి గా పనిచేసిన కాలంలో అవినీతి కి పాల్పడినట్లు పిర్యాదు రాగ, విచారణ జరిపి ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు.

### చిల్వర్‌లో రైతుల పంట రుణమాఫి బ్యానర్ ఏర్పాటు

**అల్లాదుర్గం, జూలై 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిల్వర్ గ్రామంలోని పంచాయితీ కార్యాలయ ఆవరణలో గ్రామ రైతులకు పంట రుణమాఫీ అయిన రైతుల పేర్లను బ్యానర్ల రూపంలో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజేష్ కుమార్, ఏఈఓ అమృత్, రైతులు పాల్గొన్నారు.



చిల్వర్‌లో రైతు రుణమాఫి బ్యానరును ప్రదర్శిస్తున్న అధికారులు

# పరిశ్రమల ఏర్పాటుతో ఉద్యోగ అవకాశాలు

-చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

**షాబాద్, జూలై 9, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో నూతన పరిశ్రమల ఏర్పాటు ద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. షాబాద్ మండలం చందనవెళ్లి పారిశ్రామికవాడలో ఏర్పాటు చేసిన జున్నా సోలార్ సిస్టమ్స్ లిమిటెడ్ మాన్యు ఫాక్టరింగ్ యూనిట్‌ను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డితోకలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటుకు అనేక రకాల ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు తెలిపారు. కంపెనీ యజమానులు శేఖర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, బస్వీరెడ్డి, ప్రసాదరెడ్డి మాట్లాడుతూ... చందనవెళ్లిలో 650 మెగావాట్ల అటోమేటెడ్ సోలార్ ప్యానల్ ఉత్పత్తి చేస్తున్నామని, ఇతర రాష్ట్రాల్లో 2013లో 25 మెగావాట్లతో ప్రారంభమై ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, తమిళనాడు తదితర ప్రాంతాల్లో అంచెలంచెలుగా అభివృద్ధి చేశామన్నారు. ఈ కంపెనీల్లో ప్రత్యేకంగా 300 మందికి 400 మందికి పరోక్షంగా ఉపాధి కల్పిస్తామన్నారు. వినియోగదారులకు తక్కువ ధరకు సోలార్ ప్యానల్లు అందించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్దార్‌నగర్ ఎఎంసి చైర్మన్ పీసరి సురేందర్రెడ్డి, గుడిమల్కాపూర్ ఎఎంసి వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, మాజీ ఎంపిటిసిలు కుమ్మరి చెన్నయ్య, అశోక్, మాజీ సర్పంచ్‌లు జనార్ధన్‌రెడ్డి, ఖాజామియా, శ్రీనివాస్ రెడ్డి, లింగం, పాండురంగారెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, శ్రీనివాస్రెడ్డి, చేవెళ స్వామి, యాదిరెడ్డి, రాహుల్‌గుప్తా, సంజీవరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సుభాష్ రెడ్డి, మాధవరెడ్డి, సూర్యగౌడ్, మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.



పరిశ్రమను ప్రారంభిస్తున్న చెవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

## సమాజంలో పాత్రికేయుల పాత్ర కీలకం

-శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ శ్రీనాథ్

**శామీర్‌పేట, జూలై 9, ప్రభాతవార్త:**

సమాజంలో పాత్రికేయుల పాత్ర కీలకమని, రాజ్యాంగంలోనే ప్రెస్‌కు ఫోర్త్ స్టేట్‌గా గుర్తింపును ఇచ్చారని, జర్నలిజం విలువలను కాపాడుతూ పనిచేసి ప్రజల్లో మంచి గుర్తింపును పొందాలని శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ శ్రీనాథ్ స్పష్టం చేశారు.

బుధవారం ఉమ్మడిశామీర్‌పేట మండల ప్రింట్‌మీడియా ప్రెస్‌క్లబ్ కార్యాలయాన్ని శామీర్‌పేట సిఐ శ్రీనాథ్, డిఐ రాజు, జీనోమ్‌వ్యాలీ సిఐ వెంకట్‌రెడ్డి, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, జిల్లా ఆర్టీఎ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, జిల్లా టియుడబ్ల్యుజె అధ్యక్షులు గడ్డమీది బాల్‌రాజ్, ప్రధాన కార్యదర్శి వెంకట్రామ్‌రెడ్డి, పలువురు నాయకులతో కలిసి ప్రారంభించారు. శామీర్‌పేట ఉమ్మడిమండల ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ అధ్యక్షులు క్యాతం రవి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఆతరువాత ప్రెస్‌క్లబ్‌లో నూతన అధ్యక్షులు క్యాతం రవి బాధ్యతలు చేపట్టగా అందరు పాల్గొని అభినందనలు తెలియజేసి అదేవిధంగా నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో పాల్గొన్నవారికి ప్రెస్‌క్లబ్ ప్రధానకార్యదర్శి బి.ప్రభాకర్ యాదవ్ ధన్యవాదాలు తెలియజేశారు. ప్రెస్‌క్లబ్‌కు ఆఫీస్ ఉచితంగా ఇచ్చిన ఎస్.బలవంత్‌రెడ్డికి, ఆఫీస్‌కు 20కుర్చీలు ఉచితంగా అందజేసిన క్యాతం మధుకృష్ణకు అధ్యక్షులు క్యాతం రవి సన్మానించి ధన్యవాదాలు తెలియజేశారు.

దీనిలో వారితోపాటు మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.మోహన్‌రెడ్డి, మండలకాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, మండలకాంగ్రెస్ ప్రధానకార్యదర్శి తుంకి రమేష్, ఎస్ఐలు, ఎఎంసి డైరక్టర్ శ్వేత, ప్రెస్‌క్లబ్ కార్యవర్గం, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉక్కు మహిళ సీతక్క

-షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



మంత్రి సీతక్కకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, జూలై 9, ప్రభాతవార్త:**

దేశ చరిత్రలో ప్రధానిగా అత్యంత సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని ఉక్కు మహిళగా పేరుపొందిన ఇందిరాగాంధీలా తెలంగాణలో సాహసమే జీవితంగా ముందుకుసాగిన ఉక్కు మహిళ సీతక్క అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సీతక్క జన్మదినాన్ని పురస్కరించుకొని ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివాసీ కుటుంబంలో పుట్టి ఉద్యమబాట పట్టి, తర్వాతి కాలంలో కాంగ్రెస్‌పార్టీలో కీలక నాయకురాలిగా ఎదిగిన ఆమె ప్రస్తుతం పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమశాఖలను అత్యంత సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. నిత్యం ప్రజల్లో ఉంటూ తనదైన ముద్ర వేశారని, ఆమె మంత్రిగా ఉన్న సమయంలో నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉండడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ గిరిజన ఆదివాసీ కోఆర్డినేటర్ పి.రఘునాయక్, షాద్‌నగర్ మైనార్టీ కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ ఇబ్రహీంలు కూడా మంత్రి సీతక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## కేంద్రం కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దుచేయాలి

-తాండూరులో కార్మిక, ప్రజా సంఘాల నిరసన



తాండూరులో నిరసన చేస్తున్న కార్మిక, ప్రజా సంఘాలు

**తాండూరు, జూలై 9, ప్రభాతవార్త:**

కేంద్రప్రభుత్వం కార్మికవ్యతిరేక విధానాలను వెంటనే రద్దుచేయాలని ప్రజా సంఘాలు, కార్మికసంఘాల నేతలు డిమాండ్‌చేశారు. బుధవారం దేశవ్యాప్త సార్వత్రికసమ్మెలో భాగంగా తాండూరులో ఎఐటియుసి, సిఐటియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వేరువేరుగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఎఐటియుసి జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మిపండిత్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో కార్మికులతోకలిసి నిరసన వ్యక్తంచేశారు. అనంతరం ఇందిరా చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మరోవైపు సిఐటియు జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ వివిధ కార్మికసంఘాల నేతలు కార్మికులతోకలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆయాసంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

### కొడంగల్‌లో..

**కొడంగల్, జూలై 9, ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్‌కోడ్లను వెంటనే రద్దుచేయాలని, 29 కార్మికచట్టాలను పునరుద్ధరించాలని సిఐటియు రాష్ట్ర నాయకురాలు అరుణ జ్యోతి, జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య డిమాండ్‌చేశారు. బుధవారం వివిధ కార్మిక సంఘాలతో కలిసి కొడంగల్ పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు మున్సిపల్ నాయకులు వెంకటయ్య,పకీరప్ప,చంద్రకళ,దౌల్తాబాద్,బొంరాస్‌పేట్ మండలాల నాయకులు కర్నాని సాయిలు,డప్పు రాములు,వెంకటయ్య,రాముఉ,ఆశావర్కర్ల సంఘం నాయకులు మంజుల,పద్మ,అంగన్‌వాడీటీచర్స్,హెల్పర్స్,మధ్యాహ్న భోజనం, ఆటోయూనియన్,మిషన్ భగీరథ కార్మికులు రాజు పాల్గొన్నారు.

## మహిళలు అన్నిరంగాల్లో రాణించేందుకు కృషి చేయాలి

**కొడంగల్, జూలై 9, ప్రభాతవార్త:**

మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని స్త్రీనిధి జిల్లా మేనేజర్ లక్ష్మీనారాయణ, ఆర్గనైజర్ రాజేశ్వరి అన్నారు. ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా బుధవారం పట్టణంలోని వెటర్నరీ సమావేశమందిరంలో మెప్మా ఆధ్వర్యంలో మహిళాసంఘాలసభ్యులతో సమావేశం నిర్వహించారు. సంఘాల్లో లేనిమహిళలను గుర్తించి వారిని కొత్తసంఘాల్లో చేర్పించాలన్నారు. ఆగిపోయిన సంఘాలను గుర్తించి వాటిని పునరుద్ధరించాలన్నారు. మహిళా వృద్ధాప్యసంఘాలను, కిశోరబాలికల మహిళాసంఘాలను ఏర్పాటు చేయాలన్నారు. అన్ని సంఘాలకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించడం వల్ల వారు ఆర్థికాభివృద్ధి సాధించే అవకాశం ఉంటుందన్నారు. జీవితబీమా, ప్రమాదబీమా తదితర అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. మహిళా క్యాంటిన్ ఏర్పాటుకు కృషిచేయాలన్నారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని అన్నారు. ప్రభుత్వం కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేసేవిధంగా ప్రణాళికలు సిద్ధంచేసిందన్నారు. మున్సిపల్‌పరిధిలో ఉన్న అన్నిగ్రామాల్లో మహిళలను స్వయంసహాయక సంఘాల్లో భాగస్వాములను చేయాలన్నారు. సమదావేశంలో మున్సిపల్ మెప్మా సిబ్బంది, మహిళా సంఘాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కంపెనీలు అన్నారు.. ఖతం చేస్తున్నారు

-షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆగ్రహం

-గత ప్రభుత్వ పెద్దల అండదండలని ఆరోపణ

**షాద్‌నగర్, జూలై 9, ప్రభాతవార్త:**

కంపెనీలు తెస్తామన్నారు.. ఉద్యోగాలు ఇస్తామన్నారు.. గ్రామాలను అభివృద్ధిచేస్తామన్నారు.. పిల్లలకు భవిష్యత్తు కల్పిస్తామన్నారు.. అది నమ్మిన అమాయకరైతుల భూములను ఆనాటి ప్రభుత్వాలు అతి తక్కువ ధరలకే కట్టబెట్టారు. 100 కోట్లకు పైగా ప్రభుత్వ సబ్సిడీలను కూడా అందుకున్న ఇక్కడి సొసైటీసభ్యులు రియల్ ఎస్టేట్ వ్యాపారాల కోసం ఏకంగా 142 ఎకరాల భూమికి ఎసరు పెట్టారు. ఈవ్యవహారంపై స్థానికరైతాంగం తమను మోసంచేశారని,తమభూములను అప్పనంగాకాజేసి ఇప్పుడు రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఆరోపిస్తూ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు బాధితులు వినతిపత్రం అందజేశారు. నందిగామ మండలం చేగూరు, నర్సప్పగూడ గ్రామాల మధ్య టెక్స్‌టైల్స్‌పార్కు ఏర్పాటుచేస్తామని రెండు దశాబ్దాలక్రితం హడావిడిచేసి ఇప్పుడు సదరుభూములను రియల్ వ్యాపారకేంద్రంగా మార్చిన వైనంపై ఎమ్మెల్యే శంకర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. 2002లో నందిగామ మండలంలోని చేగూరు, నర్సప్పగూడ ప్రాంతంలో టెక్స్‌టైల్స్ పార్కు ఏర్పాటుకు సందడి మొదలైందని, ఇక్కడ 142ఎకరాలలో ఈపరిశ్రమలను ఏర్పాటు చేయాలని సంకల్పించారని, అప్పటి కేంద్రప్రభుత్వం 106కోట్లసబ్సిడీ, 12కోట్లరుణాన్ని కూడా ఏర్పాటు చేసిందని, ఇక్కడ పరిశ్రమలు నిర్మించేవారు ఓసొసైటీని ఏర్పాటుచేసుకొని రైతుల నుండి భూసేకరణ మొదలు పెట్టారని అన్నారు. భూసేకరణ విషయంలో ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం రైతులకు నోటీసులుకూడా ఇచ్చిందన్నారు. రైతులతో సమావేశాలు ఏర్పాటుచేసి వారి పిల్లలకు ఉద్యోగాలు కల్పిస్తామని నమ్మించి అందుకు శిక్షణ, అనంతరం సర్టిఫికెట్లుకూడా అందజేశారని అన్నారు. తమపిల్లల బతుకులు బాగుపడతాయనే ఉద్దేశంతో రైతులు తమ భూములను తక్కువధరకు అందించారని, ఇప్పుడు కోట్ల విలువ చేసే ఈభూములు అప్పట్లో రూ.30నుండి రూ. 80వేలకు ఎకరంచొప్పున కొనుగోలుచేశారని అన్నారు. అమాయకరైతులకు ఆశలుచూపి వారి వ్యవసాయ ఆధారభూమిని అడ్డగోలుగా దోచుకోవడం సరైనచర్య కాదని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. బుధవారం రైతులనుండి వినపతిపత్రం తీసుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ విషయంలో రైతులకు చాలా అన్యాయం జరిగిందని, భూముల సేకరణ ద్వారా వారి నోటి దగ్గర కూడు లాగేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ కుట్ర వల్లే ఇది జరిగిందన్నారు. గత ప్రభుత్వ పెద్దల కుటుంబంలోని ఓ నాయకురాలికి సంబంధించిన వ్యక్తి దీనికి బినామీ అంటూ ఎమ్మెల్యే సంచలన ఆరోపణలు చేశారు. దీనిపై నేరుగా ముఖ్యమంత్రితో చర్చించి బాధితులకు న్యాయంచేసే ప్రయత్నంచేస్తానని అన్నారు. దీనిపై పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటామని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. రైతులకు సంబంధించిన వివరాలను సేకరించడానికి ఐఎన్‌టియుసి రాష్ట్ర నాయకుడు పి.రఘునాయక్‌కు ఎమ్మెల్యే శంకర్ బాధ్యతలు అప్పగించారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్



బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు సమక్షంలో బిజెపిలో చేరుతున్న గాడిపల్లి భాస్కర్

## బిజెపిలో చేరిన గాడిపల్లి భాస్కర్

**గజ్వేల్, జూలై 9 (ప్రభాతవార్త):** అధికార కాంగ్రెస్ పార్టీకి స్వస్తి చెప్పి బుధవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ బిజెపి పార్టీలో చేరారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, మెదక్ ఎంపి మాధవనేని రఘునందన్‌రావు, సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షుడు బైరి శంకర్‌ల సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా గాడిపల్లి భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి కూడా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి ఒక్క రూపాయి ఖర్చు పెట్టలేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేద ప్రజల ధరికి చేరేలా చూస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో కాషాయ జెండా ఎగురవేస్తామని పేర్కొన్నారు. అంతకు ముందు గాడిపల్లి భాస్కర్ తన అనుచరులతో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బిజెపిలో చేరిన వారిలో మున్సిపాల్ మాజీ కౌన్సిలర్లు సుభాష్‌చంద్రబోస్, రొట్టెల దాసు, గజ్వేల్ నర్సింలు, రాంచంద్రాచారి, సల్ల శ్రీనివాస్, భద్రి, మంగలిపల్లి సత్యనారాయణ ఉన్నారు.కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు మనోహర్‌యాదవ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు వెంకట్‌రెడ్డి, నాయిని సందీప్, బారు అరవింద్, వడ్డేపల్లి ప్రసాద్, పంజాల రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెలో కదం తొక్కిన కార్మికులు

**సంగారెడ్డి బ్యూరో జూలై 9, ప్రభాతవార్త :** కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ కార్మిక వర్గాన్ని బానిసలు చేసేలా అమలు చేయాలని చూస్తున్న నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయకపోతే కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి తీరుతామని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు హెచ్చరించారు. బుధవారం సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా కార్మికులు పెద్ద ఎత్తున దేశవ్యాప్త సమ్మెలో పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడించారు. అంతకు ముందు శ్రద్ధ స్కూల్ గ్రౌండ్ నుండి కలెక్టరేట్ వరకు భారీ కార్మిక ప్రదర్శన నిర్వహించారు. అనంతరం చుక్కారాములు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం మెడలు వంచే వరకు కార్మిక వర్గ పోరాటాలు ఆగవన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గం పొట్టగొట్టే విధంగా కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు లేబర్‌కోడ్లు తీసుకురావాలనుకోవడం మోడి దుర్మార్గమైన చర్య అని ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం, నాయకులు బాగా రెడ్డి, యాదగిరి, ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యకులు రాజేందర్ రెడ్డి, సుందరంగుడు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బి ప్రసాద్, నాయకులు నర్సింలు, ఎంఆర్ఎఫ్ కే పి ఎస్ నాయకులు నారాయణ, సీఐటీయూ నాయకులు నాగభూషణం, ప్రసన్న, సురేష్ రాందాస్ ,కొండల్ రెడ్డి, రమేష్, భీమ్ రెడ్డి, సువర్ణ, రాజు, ప్రకాష్, ప్రవీణ్, యాదయ్య, శోభ, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

**చిన్నశంకరంపేట, జూలై 9,ప్రభాతవార్త:** మండల పరిధి కొర్విపల్లి తండాలోని పాఠశాలలో చైల్డ్ సురక్ష ద్వారా నోట్ పుస్తకాలను విద్యార్థులకు బైండ్ల రాజ్ కుమార్ బుధవారం అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఇంద్రజ, మల్లేశం, లాలు నాయక్, బాలమల్లు, బాబు, జనార్దన్, శేఖర్, అశోక్, రమేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ నాయకులను పరామర్శించిన ఆదర్శ్ రెడ్డి

**జిన్నారం, జూలై 9,ప్రభాతవార్త:** పటాన్‌చెరు నియోజకవర్గం మండలం బీఆర్ఎస్ నాయకుడు, తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి తండ్రి ఇటీవల మరణించారు. బుధవారం పటాన్ చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి శ్రీనివాస్ రెడ్డిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం నల్తూరు గ్రామానికి వెళ్లిన ఆదర్శ్ రెడ్డి బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త రాజు మాతృమరణం విషయాన్ని తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను కలుసుకొని పరామర్శించారు. ఇరువురి కుటుంబానికి ధైర్యం చెప్తూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆదర్శ్ రెడ్డి తో పాటు జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్, జిన్నారం మండల అధ్యక్షుడు రాజేష్, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

### విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

**సిద్దిపేట అర్బన్, జూలై 9, ప్రభాతవార్త :** సిద్దిపేట అర్బన్ మండలంలోని వెల్కటూర్ ప్రభుత్వ పాఠశాలలో ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలను నిర్వహించారు. అనంతరం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లులకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి భాస్కర్ మాట్లాడుతూ ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ద్వారా విద్యార్థుల కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు కంటి పరీక్షల నిర్వహణ వలన విద్యార్థుల ఆరోగ్య సమస్యలు కూడా తీరుతాయన్నారు. ఎర్త్ ఫౌండేషన్ ఫౌండర్ కలవేని శ్రీనివాస్ మాట్లాడుతూ ఉచిత కుట్టు శిక్షణలను, ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి రాజు ప్రభాకర్‌రెడ్డి, వివో అధ్యక్షురాలు,ప్రాథమిక, ఉన్నత పాఠశాల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ

**గజ్వేల్ టౌన్, జులై 9 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వా సుపత్రి ఆవరణలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత అల్పాహార పంపిణీ కార్యక్రమం 5వ సంవత్సరం 9వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఉపాధ్యక్షుడు డాక్టర్ కుమారస్వామి, లయన్ పరమేశ్వరచారి, లయన్ గుడాల రాధాకృష్ణ, లయన్ మల్లేశంగౌడ్‌లు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో ప్రతిరోజు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అల్పాహారం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా తిర్మలాపూర్ శ్యాంప్రసాద్‌శర్మ కుమారుడు శాస్త్రుల చిద్విలాసశర్మ జన్మదినం సందర్భంగా వారి కుటుంబసభ్యుల సౌజన్యంతో అల్పాహారంతో పాటు అరటిపండ్లు, బ్రెడ్, పులిహోర పంపిణీ చేయడంతో పాటు నిరుపేదలకు వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరశర్మ, శ్యామ్‌సుందర్‌శర్మ, రామేశ్వరశర్మ, రుషికేష్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

### ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి

-ఎస్ఐ విజయ్‌కుమార్

**ములుగు, జూలై 9 (ప్రభాతవార్త):** తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ములుగు ఎస్ఐ విజయ్‌కుమార్ సూచించారు. బుధవారం ములుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాలు, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్, నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ విజయ్‌కుమార్ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దని, తెలిసీ తెలియని వయసులో ప్రేమ పెళ్లి అంటూ జీవితాలు నాశనం చేసుకోవద్దన్నారు. విద్యార్థి దశ చాలా కీలకం అని, క్రమశిక్షణతో చదువుకునే వారు ఉన్నత స్థితికి వెళ్తారన్నారు. అవసరం ఉంటే తప్ప సోషల్ మీడియాను ఉపయోగించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉదయభాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, గజ్వేల్ షీటీమ్ బృందం హెడ్ కానిస్టేబుల్ మహేందర్‌రెడ్డి, మహిళా కానిస్టేబుల్ శ్యామల, లావణ్య, కానిస్టేబుళ్లు మహేష్, సుధాకర్, విద్యాసాగర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



సిపిని మర్యాద పూర్వకంగా కలిసిన ఎస్ఐ లక్ష్మారెడ్డి

## నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన లక్ష్మారెడ్డి

**హుస్నాబాద్ రూరల్, జూలై 9, ప్రభాతవార్త :** హుస్నాబాద్ నూతన ఎస్ఐగా పి.లక్ష్మారెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు.గతంలో ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వహించిన తోట మహేష్ బదిలీపై సిద్దిపేట స్పెషల్ బ్రాంచ్‌కు వెళ్లడంతో కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో పనిచేసిన లక్ష్మా రెడ్డి బదిలీలో భాగంగా హుస్నాబాద్ ఎస్ఐగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.

**సిపిని మర్యాద పూర్వకంగా కలిసిన లక్ష్మారెడ్డి ...**

హుస్నాబాద్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన పి.లక్ష్మారెడ్డి సిద్దిపేట పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సిపి అనురాధరెడ్డితోపాటు ఏసిపి సదానందం, సిఐ కోంద్ర శ్రీనివాస్‌లను వేరువేరుగా మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధినిర్వహణలో అలసత్వం వహించకుండా, ఫిర్యాదుదారులతో మర్యాదగా ఉంటూ శాంతి భద్రతలకు పెద్ద పీట వేయాలని సూచించారు. నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన లక్ష్మారెడ్డికి వారు శుభాకాంక్షలు తెలిపారు.

## స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



సమావేశంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

**చేర్యాల, జూలై 9, ప్రభాతవార్త :** రానున్న స్థానిక సంస్థల్లో బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆ పార్టీ నేత ముస్త్యాల బాల్ నర్సయ్య కార్యకర్తలు సూచించారు.బుధవారం మండలంలోని కొత్త దొమ్మాట గ్రామంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బీఆర్ఎస్ పదేళ్ళలో చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేసి అభ్యర్థులను గెలుపించుకోవాలన్నారు. సమావేశంలో మాజీ సర్పంచ్ బిక్షపతి, మల్లేశం, మాజీ ఎంపిపి కరుణాకర్, శివగారి అంజయ్య, నాగేశ్వర్‌రావు, భాస్కర్, కృష్ణారెడ్డి, తిరుపతిగౌడ్, ఇన్నారెడ్డి, కొలిపాక శ్రీనివాస్, తాండ్ర సాగర్, మధు, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి



ర్యాలీ నిర్వహిస్తున్న ఆయా సంఘాల నాయకులు

**చేర్యాల, జూలై 9, ప్రభాతవార్త :** నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సిఐటియు, ఏఐటియూసి, ఎఐకెఎస్, ఎఐఎడబ్ల్యూ వామ పక్ష ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ఈ ర్యాలీలో ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**ధూళిమిట్ట, జూలై 9, ప్రభాతవార్త :** పేదల సొంతింటి కలని కాంగ్రెస్ పార్టీ నిజం చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గిరికొండల్‌రెడ్డి అన్నారు. బుధవారం జాలపల్లి, లింగపూర్, బెక్కల్ గ్రామాల్లో నాయకులతో కలిసి కొండల్‌రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇళ్లు రానివారు ఎవరూ ఆందోళన చెందకూడదని అందరికి వచ్చే విధంగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జీవన్‌రెడ్డి, కోల సాయిలు, చెట్కూరి కమలాకర్‌యాదవ్, బండి శ్రీనివాస్, నారోజు శ్రీనివాస్, మేఘ మల్లేశం, సుదర్శన్‌రెడ్డి, గద్దల మహేందర్, రితేష్‌గౌడ్, అనిల్‌గౌడ్, బాలరాజు, గంగాధర్, శ్రీనివాస్, మంద శ్రీను, చొప్పరి మల్లేశం తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు షూల పంపిణీ

**చేర్యాల, జూలై 9, ప్రభాతవార్త:** మండలంలోని పోతిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన రామ తిరుపతి బుధవారం ఉచితంగా షూలు పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఇదే పాఠశాలలో చదువుకున్నానని గుర్తు చేస్తూ,ఇక ముందు కూడా తన సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు ఆయనను ఘనంగా శాలువాతో సన్మానించారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కిషన్,ఉపాధ్యాయులు డి.అయిల్‌రెడ్డి,ఈగ ఆంజనేయులు,కర్రోల్ల విజయ్‌కుమార్,రుద్రారం సంధ్యారాణి,స్వరూప,కవిత తదితరులు ఉన్నారు.

## ఎస్ఐని కలిసిన బిజెపి నాయకులు

**చేర్యాల, జూలై 9, ప్రభాతవార్త :** చేర్యాల పోలీస్ స్టేషన్లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై వేముల నవీన్‌ను బిజెపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు వడ్లకొండ సంజీవులు, జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు సురేష్‌గౌడ్, ఉదయ ప్రకాష్, అయిత రాజు,తౌట బాలరాజు,మండి కొండ శ్రీనివాస్, కొట్టె చంద్రమౌళి, వినయ్, రాములు, మహేష్ ఉన్నారు.




ఎస్సై నవీన్‌ను సన్మానిస్తున్న బిజెపి నాయకులు



సిద్దిపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మిక సంఘాలు



కొమురవెల్లిలో...



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



మర్కుక్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట...

# కార్మికులకు అన్యాయం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

కేంద్రంలోని బిజెపి సర్కారు కార్మిక వర్గాలకు తీరని అన్యాయం చేస్తుందని సీఐటియూ, ఏఐటియూసి, బిఆర్ టియు, హెచ్ఎంఎస్ కార్మిక సంఘాల నాయకులు గోపాలస్వామి, లక్ష్మణ్, నరసింహులు, సుదర్శన్‌రావులు అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని..29 రకాల చట్టాలను వెంటనే తీసుకరావాలని స్కీం వర్కర్లందర్నీ పర్మినెంట్ చేసి కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సార్వత్రిక సమ్మె కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో బుధవారం ర్యాలీ నిర్వ హించారు. జిల్లా కేంద్రంలోని చర్చి గ్రౌండ్ నుంచి ప్రారం భమైన ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా పాత బస్టాండు వరకుసాగింది. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు వ్యతిరేకించినా 29 చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను అమోదించిం దన్నారు. వెంటనే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసి కార్మిక వర్గానికి న్యాయం చేయాలన్నారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు కార్మిక వర్గాలు కేంద్ర ప్రభు త్వంపై పోరాటం చేస్తాయని హెచ్చరించారు. కార్యక్రమం లో ఆయా సంఘాల నాయకులు మల్లారెడ్డి, సత్తయ్య, రవికుమార్, మహేష్, కనకయ్య, వెంకటయ్య, సంపత్, చంద్రం, అరవింద్, నర్సింలు, మల్లేశం, కౌసల్య, లలిత, భూలక్ష్మి, నీరజ, అరుణ, శ్రీలత, మేఘమాల,కళావతి తదితరులు పాల్గొన్నారు.

**పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే లేబర్ కోడ్‌లు**

**కొమురవెల్లి, జూలై 9, ప్రభాతవార్త :** కేంద్రంలోని బిజెపి సర్కారు పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గ హక్కులను కాలరాస్తూ కార్మికులను కట్టు బానిసలు చేసే విధానాలు అమలు చేస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాడూరి రవీందర్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బద్దిపడగ కృష్ణారెడ్డిలు ఆవేదన వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా నరేంద్రమోడీ అవలంభిస్తున్న కార్మిక, రైతాంగ ప్రజా వ్యతిరేక విధానా లకు నిరసనగా కార్మిక, రైతు సంఘాలు ఇచ్చిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాటలు చేస సాధించుకున్న 29 లేబర్ కోడులను రద్దు చేసి నాలుగు లేబర్ కోడులను తీసుక రావడంతో కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుంద న్నారు. వెంటనే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసి 29 లేబర్ కోడులను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో కార్మిక, రైతు,ప్రజాసంఘాల నాయకులు ఇస్తారి, బాల కిషన్, ఎల్లయ్య, నర్సింలు, యాదగిరి, భరత్‌కుమార్, రాజు, రాజలింగం, బాలరాజు, యాదగిరి, పద్మ, నర్సింలు, రాజు,ఎల్లయ్య, కనకయ్య పాల్గొన్నారు.

**జగదేవ్‌పూర్‌లో...**

జగదేవ్‌పూర్, జులై 9 (ప్రభాతవార్త): కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్‌ల బిల్లులు తీసుకువస్తుందని, అట్టి బిల్లులను వెంటనే రద్దు చేయా లని సిపిఎం నాయకులు బాలకృష్ణారెడ్డి, సిఐటియు మం డల కన్వీనర్ మరాఠి కృష్ణమూర్తిలు అన్నారు. బుధవారం దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా జగదేవ్‌పూర్‌లో గ్రామపంచాయతీ కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, కాం ట్రాక్ట్ కార్మికులు సమ్మెలో పాల్గొని ఎల్లమ్మ దేవాలయం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ నిర్మలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులందరికీ కనీస వేతనం రూ.26వేలు అందించాలని, పది గంటల పని విధానం జిఓను రద్దుచేసి 8 గంటల పని విధానాన్ని అమలు పర్చాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని, దానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె నిర్వ హించడం జరిగిందని తెలిపారు.కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు యాదగిరి, లోకుల నర్సింలు, కనకమ్మ, మధ్యాహ్న భోజన కార్మికులు కనకమ్మ, లక్ష్మి, బిక్షపతి, కిష్టమ్మ, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

**మర్కుక్‌లో...**

**మర్కుక్, జూలై 9 (ప్రభాతవార్త):** కార్మికుకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించి, 10 గంటల పని విధానం జివోను రద్దుచేసి 8 గంటల పని విధానం అమలుపర్చా లని సిఐటియు మండల కన్వీనర్ బాల్‌లక్ష్మి, మండల నాయకుడు పొట్టోళ్ల దాసు డిమాండ్ చేశారు. బుధవారం సిఐటియు ఇచ్చిన పిలుపు మేరకు మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తంచేసి సమస్యలు పరిష్క రించాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతిపత్రం అంద జేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరాస్తున్నందున దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను నిర్వహిస్తున్నామని తెలిపారు. 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకువచ్చిందని, కేంద్ర ప్రభుత్వం వెంటనే కార్మికులకు నష్టపరిచే లేబర్ కోడ్‌లను రద్దు చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు మల్లేశం, కుమార్, సుశీల, మహేశ్వరి, రాణి, లక్ష్మి, స్వప్న, లత, సునీత, భాగ్య తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలలో భోజనాన్ని పరిశీలిస్తున్న బాబునాయక్

## ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన బాబునాయక్

**రాయపోల్ జూలై 9 ప్రభాతవార్త :** మండల పరిధిలోని రామారం జడ్పీ హెచ్ఎస్ పాఠశాలను బుధవారం మండల ప్రత్యేక అధికారి బాబునాయక్, ఎంపిడివో బాలయ్య ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల ఆహార మెనూ,వంట గదిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థులకు నాణ్యా మైన భోజనం అందించాలని అన్నారు.రోజువారి మెనూని పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు విద్యార్థుల నుంచి భోజన నాణ్యతపై ఫీడ్‌బ్యాక్ తీసుకొని ఎలాంటి ఇబ్బందులు రాకుండా మెనూని పక్కగా అమలు చేయాలని ఆదేశించారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి : తహసీల్దార్



వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటుతున్న దృశ్యం

**కొమురవెల్లి, జూలై 9, ప్రభాతవార్త :** వనమహోత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని మొక్కలు నాటాలని తహశీల్దార్ దివ్య, కొమురవెల్లి మల్లి కార్జున స్వామి దేవాలయం ఈవో అన్నపూర్ణ అన్నారు. దేవాదాయశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం దేవాలయానికి చెందిన స్థలంలో రాజీవ్ రహదారి కమాన్ వద్ద ఏర్పాటు చేసిన ఉద్యావనంలో 500 మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనమహోత్సవంలో నాటిన ప్రతి మొక్కను కంటికి రెప్పాలకాపాడాలన్నారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడివో వర్మ, ఆలయ ఏఈవో శ్రీనివాస్, పర్యవేక్షకులు శ్రీరాములు, సురేందర్‌రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, ఎలక్ట్రికల్ ఎఈ భాస్కరరావు, ధర్మకర్త మండలి సభ్యులు శ్రీనివాస్,అంజిరెడ్డి, మోహన్‌రెడ్డి, పూజారులు, వేదపండితులు, ఒగ్గు పూజారులు మల్లయ్య, మధుసూదన్‌శర్మ, బొద్దుల కనకయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలు

**ములుగు, జూలై 9 (ప్రభాతవార్త):** ములుగు మండలం మామిడ్యాల గ్రామంలో సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలు మామిడ్యాల గ్రామ సంఘం-1 ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షురాలు పొట్ట విజయ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిర మహిళా శక్తి పథకాలను ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సెర్ప్ గ్రూపులలో చేరి వడ్డీలేని రుణాలు, ప్రమాద బీమా పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివో పల్లా లక్ష్మిరెడ్డి, గ్రామ మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.



ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్న మహిళా సంఘం సభ్యులు




అనంతరావుపల్లిలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహిస్తున్న దృశ్యం

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**గజ్వేల్ టౌన్, జూలై 9 (ప్రభాతవార్త):** మహిళా శక్తి పథకం మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ప్రభుత్వం అందజేసే వడ్డీలేని రుణాలు మహిళా సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా పురోగాభివృద్ధి చెందాలని అనంతరావుపల్లి గ్రామ కార్యదర్శి జ్యోతి, సిఏ హేమలత, గ్రామైఖ్య సంఘ అధ్యక్షురాలు దాసరి లలితలు అన్నారు. బుధవారం గజ్వేల్ మండలం అనంతరావుపల్లి గ్రామ మహిళా సమైఖ్య భవనం వద్ద ఇందిరా మహిళా శక్తి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు సంఘటితమై ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్, ప్రభుత్వ పిలుపు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. మహిళల అభివృద్ధికి వడ్డీలేని రుణాలతో పాటు భీమా సౌకర్యం, బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరుచేసి జీవనోపాధి కల్పిస్తున్న విధానాలపై చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్రవంతి, లావణ్య, మల్లేశ్వరి, శిరీష, లక్ష్మి, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జాప్యం చేయొద్దు



ఇందిరమ్మ కమిటీ సభ్యులతో మాట్లాడుతున్న ఎంపిడిఓ అశోక్‌కుమార్

**మర్కుక్, జూలై 9 (ప్రభాతవార్త):** ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టాలని గ్రామ ప్రత్యేకాధికారి, ఎంపిడిఓ అశోక్‌కుమార్ సూచించారు. మండల పరిధిలోని భవానందపూర్ గ్రామ పంచాయతీలో బుధవారం ఇందిరమ్మ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్ణీత గడువులోగా పనులు ప్రారంభించాలని తెలిపారు. ఇంటి నిర్మాణంలో ఎలాంటి జాప్యం లేకుండా పనులను పూర్తి చేయాలని సూచించారు. అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారుల వద్దకు వెళ్ళి ఇంటి నిర్మాణ పనుల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చింతకాయల కృష్ణ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు తప్పవు : ఎస్ఐ

**బెజ్జంకి, జూలై 9, ప్రభాతవార్త :** మైనర్లకు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ బోయిని సౌజన్య హెచ్చరించారు. బుధవారం లక్ష్మీపూర్ గ్రామంలో గ్రామస్తులకు సైబర్ క్రైమ్, దొంగతనాలు, మైనర్ డ్రైవింగ్, మత్తు పదార్థాలు వంటి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. గ్రామంలో అపరిచిత వ్యక్తులు కనబడ్బితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం సీసీ కెమెరాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎఎస్ఐ శంకర్‌రావు, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



రోడ్డుపై వరి నాట్లు వేస్తున్న దృశ్యం

## రోడ్డుపై నాట్లు వేసి నిరసన తెలిపిన తండా వాసులు

**అక్కన్నపేట, జూలై 9, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పంతులు తండా గ్రామ పంచాయతీ పరిధిలోని పిక్కుతండా ధరావత్ తండాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని మండల బిజెపి గిరిజన మోర్చా అధ్యక్షులు రైనా నాయక్ వినూత్న రీతిలో బుధవారం రోడ్డుపై వరి నాటు వేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిక్కుతండా ధరావత్ తండాకి వెళ్లే దారిలో వర్షం పడితే నీరు నిలవడంతో బాటసారులు, వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆయా తండాలకు చెందిన రైతులు వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లేలంటే ఇదే దారిగుండా వెళ్లాల్సి వస్తుందన్నారు. వర్షం పడితే నీరు నిలవడంతో దారిగుండా వెళ్లాలంటే ఇబ్బందులు తప్పడం లేదన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌కు రోడ్డు బాగుచేయించాలని ఎన్ని సార్లు విన్నవించిన ఫలితం దక్కడం లేదన్నారు. ఇప్పటికైన మంత్రి స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో గిరిజన మోర్చా నాయకులు, తండావాసులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి నేతృత్వంలోనే రైతులకు న్యాయం



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు

**సిద్దిపేట అర్బన్, జూలై 9,ప్రభాతవార్త :** ఎవరి ప్రభుత్వంలో రైతుల సంక్షేమానికి కృషి చేశామో వివరించేందుకు దమ్ముంటే కెసిఆర్, కెటిఆర్‌లు అసెంబ్లీలో చర్చకురావాలని కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి.ఇమామ్ (అత్తు) డిమాండ్ చేశారు. సిద్దిపేట పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు.బీఆర్ఎస్ సర్కారు హయాంలో రైతులకు ఒరగబెట్టిందేమిలేదని కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాతనే సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రైతులకు న్యాయం జరుగు తుందన్నారు. 10 యేండ్లు మంత్రిగా పని చేసిన కెటిఆర్ అధికారం కోల్పో గానే గల్లీ లీడర్‌గా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.అసెంబ్లీకి రమ్మంటే సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో కూర్చొని కల్లు తాగిన కోతిలాగా వ్యవహారించడం సిగ్గుచేటన్నారు. 10 యేండ్లు అధికారంలో అవినీతికి పాల్పడ్డారు తప్ప ప్రజలకు ఒరగబెట్టిందేమిలేదని ఆరోపించారు. బిఆర్ఎస్ నాయకులు ఆడుతున్న నాటకాలను ప్రజలు నమ్మస్థితిలో లేరన్నారు. రైతులతో పాటు అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సిఎం రేవంత్‌రెడ్డి సర్కారు ముందుకు సాగుతుందన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు గయాజుద్దీన్, హర్షద్, సలీం, ఫయాజ్, పప్పు మధు తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడి ఇంటి కలను నెరవేర్చాలన్నదే సర్కార్ ధ్యేయం

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్

**కొమురవెల్లి, జూలై 9, ప్రభాతవార్త :** ప్రతిపేదవాడి ఇంటి కలను నెరవేర్చాలన్నదే సర్కార్ ధ్యేయమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ అన్నారు. మండలపరిధిలోని మర్రిముస్త్యాలలో బుధ వారం జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించి మాట్లాడారు. గత బిఆర్ఎస్ సర్కారు హయాంలో డబుల్ బెడ్ రూంల పేరిట గూడు లేని నిరుపేదలకు తీరని అన్యాయం చేశారు తప్ప ఎక్కడ కూడా పేదలకు డబుల్ బెడ్ రూం ఇల్లు ఇవ్వలేదన్నారు.కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో పేద ప్రజల స్వంత ఇంటి కలను సాకారం చేస్తుందన్నారు. పేదల సంక్షేమానికి కాంగ్రెస్ సర్కార్ అనేక పథకాలను అమలు చేస్తూ నిరంతరం కృషి చేస్తుందన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే కాంగ్రెస్ సర్కార్ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎల్లయ్య, రాజు, మల్లేశం, రమేష్‌రాజ్, సంపత్, భిక్షపతిగౌడ్, నవీన్‌గౌడ్, రవి, కృష్ణారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, రాజు, సంజీవరెడ్డి, రామిరెడ్డి, ఐలేనిగౌడ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న కాంగ్రెస్ నేతలు

# విద్యారంగా పటిష్టతకు చర్యలు చేపట్టాలి

**టిఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి**

**రాయపోల్ జూలై 9ప్రభాతవార్త:** ప్రభుత్వ విద్యా రంగ పటిష్టతకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి డిమాండ్ చేశారు. మంగళవారం రాయ పోల్ మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి, వీరనగర్, దొడ్లపల్లి, వడ్డేపల్లి, సయ్యద్‌నగర్, రామారం, గొల్ల పల్లి, ఉదయ్‌పూర్, కొత్తపల్లి, రాంసాగర్, ముంగజి పల్లి, చిన్నమాసాన్‌పల్లి పాఠశాలలను సంఘం సభ్యత్వ నమోదులో భాగంగా ఆయన ప్రతినిధు లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వం చేపట్టిన బడిబాట, టీఎస్‌యూటీఎఫ్ చేపట్టిన ఎన్రోల్మెంట్ ప్రచారజాత ఫలితంగా రాష్ట్ర వ్యాప్తం గా లక్షకుపైగా విద్యార్థుల నమోదు జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాల్లో మౌళిక వసతుల కల్పన, ప్రి ప్రైమరీ తరగతుల నిర్వహణ తరగతికి ఒక ఉపా ధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకోవలన్నారు. పర్యవేక్షణాధికారులు డీఈవో, డిప్యూటీ ఈవో, ఎంఈవోల ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చేసి పటిష్టమైన తనిఖీ యంత్రంగాని ఏర్పాటు చేయా లని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు టి శివలింగం, ఎం రవీందర్, మండల అధ్యక్షులు పి శ్రీధర్, ఉపాధ్యక్షురాలు విజయ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తప్పెట్ల యాదగిరి



కోర్పల్‌లో మొక్కలు నాటుతున్న న్యాయమూర్తి సౌజన్య

## లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం : న్యాయమూర్తి సౌజన్య

**చౌటకూరు, జూలై 9, ప్రభాతవార్త:** గ్రామాల్లో చిన్న చిన్న భూతగాదాలను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి బి.సౌజన్య పేర్కొన్నారు. మండల పరిధిలోని కోర్పల్‌లో బుధవారం పౌరులకు న్యాయ సేవలపై రైతు వేదికలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి సౌజన్య మాట్లాడుతూ కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ చక్కని వేదిక అని గుర్తుచేశారు. లోక్‌అదాలత్‌లో కేసులను రాజీ చేసుకుంటే డబ్బులు, సమయం ఆదా అవుతుందన్నారు. న్యాయసేవాధికార సంస్థ ద్వార ఉచితంగా న్యాయసహాయం చేస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ సమస్యలను న్యాయమూర్తి దృష్టికి తేగా నివారణకు తగు సూచనలు, సలహాలు అందచేశారు. రైతు వేదిక ఆవరణలో న్యాయమూర్తి మొక్కలు నాటారు. సింగూరు గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులకు చట్టలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శంకర్, ఏఓ ప్రవీణ్, రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ ప్రమోద్, పంచాయితీ కార్యదర్శి మల్లేశం, ఏఈఓలు ప్రవీణ్, దత్తు, రైతులు పాల్గొన్నారు.

## జెఎన్‌టియుపై తప్పుడు ప్రచారం సరికాదు : ప్రిన్సిపాల్



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ నరసింహ

**చౌటకూరు, జూలై 9, ప్రభాతవార్త:** నిరాధారమైన ఆరోపణలు చేస్తూ సుల్తాన్‌పూర్‌లోని జెఎన్‌టియు ఇంజనీరింగ్‌కళాశాల ప్రతిష్టను దిగజార్చడం సరికాదని ప్రిన్సిపాల్ నరసింహ అన్నారు. బుధవారం కళాశాలలో విలేకరుల సమావేశంలో ప్రిన్సిపాల్ నరసింహ సిబ్బందితో కలిసి మాట్లాడుతూ కళాశాలలో అసాంఘీక కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాలకు మంచి పేరు ఉందని, కళాశాలలో విద్యన అందుకున్న విద్యార్థులకు ప్లేస్‌మెంట్‌లు వస్తున్నాయని గుర్తు చేశారు. కళాశాలలో కొనసాగుతున్న అసాంఘీక కార్యక్రమాలపై విచారణకు డిమాండ్ చేయడం విచారకరమని విచారం వ్యక్తం చేశారు. ఉద్దేశపూర్వకంగానే కొందరు కళాశాలను ఆబాసు పాలు చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో పలు కళాశాలలో పలు అభివృద్ది పనులు చేపట్టినట్లు గుర్తుచేశారు. సమావేశంలో ఆయా విభాగాల హెచ్‌ఓడిలు రజగేష్ జోషి, గ్రీపాద్ ప్రసన్న ప్రసన్న లక్ష్మి, బేబి షాలిని పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే



అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

**రామచంద్రాపురం, జూలై 9, ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజీ, మ్యాక్ సొసైటీ, ఇక్రిసాట్ ఫెన్సింగ్ ఏరియాలలో 1 కోటి 26లక్షల రూపాయలతో చేపట్టే అభివృద్ధి (సిసి రోడ్లు, వాటర్ డ్రైనేజీ పనులు, ప్రహరి గోడ నిర్మాణం పనులకు) కార్పొరేటర్ వెన్నవరం సింధూఆదర్శ్‌రెడ్డితో కలిసి భూమి పూజ నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్ నాయకులు పరమేశ్, ఐలేష్,పృథ్వీరాజ్, ఆలయ కాలనీల సంక్షేమ సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

## శ్మశానవాటికలో సమస్యలు పరిష్కరించండి



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న బిజెపి నాయకులు

**సంగారెడ్డి టౌన్, జూలై 9, ప్రభాతవార్త:** పట్టణంలోని వైకుంఠపురం దగ్గరలోని స్మశాన వాటికలో సమస్యలు తాండవిస్తున్నాయని, సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు మున్సిపల్ కమిషనర్‌కు బుధవారం ఫిర్యాదుచేశారు. బజెపి పట్టణ అధ్యక్షులు దోమల విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందించిన సందర్బంగా దోమల విజయ్‌కుమార్ మాట్లాడుతూ స్మశాన వాటికలో నీటి వసతి కరువైందని, చెత్తాచెదారంతో దుర్వాసన వెదజల్లుతోందని, పిచ్చి మొక్కలతో అడవిని తలపస్తోందని, సాన్నాల గదులు ఉపయోగంలోకి వచ్చేలా చూడాలని వినతిపత్రం అందచేశామన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్‌లు, బిజెపి నాయకుల మందుల నాగరాజ్, కొనిని వాసు, నాయికోటి రమేష్, శివంగుల నాగరాజ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణానికి ఆత్మ కమిటీ చైర్మన్ శంకుస్థాపన

**గుమ్మడిదల జూలై 9(ప్రభాతవార్త):** మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఇందిరమ్మ పక్క ఇల్లు నిర్మాణం సందర్భంగా లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం శంకుస్థాపన బుధవారం ఆత్మ కమిటీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పేదలకు లబ్ధి చేకూరిందంటే కేవలం ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ పార్టీ గెలుపొందినప్పుడే అని అన్నారు. ప్రతి పేదవారికి పక్క గృహాలు నిర్మించుకోవాలనే ఆశలు కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు. ఇందిరమ్మ కలలుగన్న రాజ్యం రైతుల రాజ్యం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమనిన్నారు. కార్యక్రమంలో కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ విజయ్ కుమార్, పెన్నెం ప్రభు, అశోక్, రమేష్, ప్రీతి, రాణి, పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఆత్మ కమిటీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి

# కార్మిక వ్యతిరేక లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలి



దౌల్తాబాద్ ర్యాలీ నిర్వహించిన సిఐటియు నాయకులు



ఆర్‌డిఓ కార్యాలయం ముందు బైఠాయించిన కార్మికులు



జోగిపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



ఎల్గోయి గ్రామంలో...

**హత్నూర, జూలై 9 ప్రభాతవార్త :** కార్మిక సంఘాల దేశావ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో హత్నూర మండలం దౌల్తాబాద్‌లోని రాజీవ్ గాంధీ విగ్రహం దగ్గర నుండి అంబెద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. ఈ కార్యక్రమనికి సీఐటీయూ జిల్లా నాయకురాలు పి.మంగ అధ్యక్షత వహించారు. ఈ సందర్బంగా సీఐటీయూ జిల్లా నాయకులు పి.అశోక్ కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్ర బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్‌లో ఎలాంటి చర్చ లేకుండా 4లేబర్ కోడ్‌లను తెచ్చిందన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని పనిదినాన్ని 10గంటలకు పెంచుతూ తీసుకొచ్చిన జిఓ 282ను వెంటనే రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు.

ఈ సందర్బంగా అంగన్వాడీ రాష్ట్ర కోశాధికారి మంగ, సీఐటీయూ మండల నాయకులు కె.శేఖర్ ఆశావర్కర్స్ యూనియన్ మండల నాయకురాలు ప్రశాంతి, లోటస్ పరిశ్రమ యూనియన్ కార్యదర్శి వీరేశం, సుగుణ పరిశ్రమ యూనియన్ నాయకులు షబ్బీర్ గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు పోచయ్యలు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు బిక్ష పతి సాయిలు విజయ, లక్ష్మి ్మ, పద్మ సంఘమేశ్వరి, జి. కవిత, లావణ్య, రత్నమ్మ, సద్గుణ పోచయ్య, ఎల్లయ్య ఎం.కుమార్, కె.రమేష్, సునీతా జ్యోతి పాల్గొన్నారు.

**పుల్‌కల్‌లో...**

**పుల్‌కల్, జూలై 9, ప్రభాతవార్త:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతరేక విధానాలు అవలంబిస్తూ కార్మికులకు శాపంగా మారిందని తక్షణమే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సిఐటియు అందోల్ డివిజన్ కార్యదర్శి డి.విద్యాసాగర్ డిమాండ్ చేశారు. పుల్‌కల్‌లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ కార్మిక చట్టాలను మారుస్తూ లేబర్ కోడ్ చట్టాలను తెస్తూ కార్మికులను యజమానులకు గులాములుగా చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పని గంటలను 10 గంటలుగా పెంచుతూ జీవో విడుదల చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీఓను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని శివంపేట్ జాతీయ రహదారిపై చార్మినార్ వేవరీస్ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు కృష్ణ, వెంకటేశం, లింగం, రాములు, ప్రభాకర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**జహీరాబాద్‌లో...**

**జహీరాబాద్, జూలై 9, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని చూస్తున్న 4 లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి సాయిలు డిమాండ్ చేశారు. బుధవారం జహీరాబాద్‌లో కార్మికులు పెద్దఎత్తున దేశవ్యాప్త సెమ్మెలో పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ జాతీయ రహదారిపై ప్రదర్శన చేపట్టి ఆర్‌డిఓ కార్యాలయాన్ని ముట్టిడించి బైఠాయించారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ 4 లేబర్‌కోడ్లను వెంటనే రద్దు చేయకుంటే కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి తీరుతామని హెచ్చరించారు.

కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్ మహిపాల్, రాజిరెడ్డి, ఆయా పరిశ్రమలు, యూనియన్ నాయకులు కనకరెడ్డి, గణేష్, సందీప్‌రెడ్డి, యశోదమ్మ, యల్లప్ప, నాగమణి, నందమ్మ, గౌరమ్మ, దనరాజ్, రవి, ప్రభు, శశికళ తదితరులు పాల్గొన్నారు.

**జోగిపేటలో...**

**జోగిపేట, జూలై 9, ప్రభాతవార్త:** కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని అందోలు డివిజన్ సిఐటియు కార్యదర్శి విద్యాసాగర్ డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం స్థానిక మార్కెట్ యార్డు నుంచి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక చౌరస్తాలో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని, కార్మికవర్గాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ప్రభాకర్, రాములు, క్రిష్ణ, నరేందర్, శివ, సురేష్, పెంటయ్య,పద్మ, శేఖమ్మ, కంపెనీ కార్మికులు, అంగన్వాడీలు, ఆయాలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

**ఎల్గోయిలో...**

**ఝరాసంగం, జూలై 9, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న 4 లేబర్‌కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని టిఎస్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బి.రాంచందర్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ఎల్గోయిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం రైతులు, వ్యవసాయ కూలీలతో కలిసి పంచాయతీ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్మిక వ్యతిరేక పార్టీ బిజెపి అని తేటతెల్లమయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి హామి చట్టం అమలు కోసం ఏడాదికి 2 లక్షల కోట్లు కేటాయిస్తే ప్రతి కూలికి రోజుకు 6 వందల రూపాయల చొప్పున సంవత్సరంలో 2 వందల రోజులు పని కల్పించవచ్చన్నారు.

పేదలను పట్టించుకోని ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ధనవంతులైన ఆధాని, అంబానీలకు, పెట్టుబడి దారులకు మాత్రం లక్షల కోట్లు మాఫీ చేయడం నిజం కాదా అని ప్రశ్నించారు. కార్య క్రమంలో సంఘం నాయకులు తుల్జారాం, క లక్ష్మణ్, పవన్, శంకర్, బాలప్ప, సంజీవ్, తులజమ్మ, నర్సింఉ, రాజు తదితరులు పాల్గొన్నారు.



స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుంటున్న మున్సిపల్ కమిషనర్

## గుమ్మడిలలో పర్యటించిన మున్సిపాలిటీ కమిషనర్

**గుమ్మడిదల జూలై 9(ప్రభాతవార్త) :** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో బుధవారం మున్సిపల్ కమిషనర్ దశరథ్ పర్యటించి పలు సమస్యలను అడుగు తెలుసుకున్నారు. కేంద్ర ప్రాథమిక పాఠశాలలోని భవనాన్ని తాత్కాలికంగా నిర్వహిస్తున్న ఎస్సీ బాలుర వసతి గృహాన్ని అలాగే మున్సిపాలిటీ పరిధిలోనీ బోరుబావులను, పలు వార్డులలోని రోడ్లను పరిశీలించి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీ గుమ్మడిదలను పై అధికారులతో మాట్లాడి ఎలాంటి సమస్య ఉన్న పూర్తిగా సహకారాలు అందిస్తూ అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. వార్డులలో ఎలాంటి సమస్య ఉన్న తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అత్యవసర వసతులు ముఖ్యంగా త్రాగే నీరు, విధి దీపాలు, మురుగునీరు, కనీస అవసరాల సేవలు అందించుటకు తమ సిబ్బంది ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో ఈవో ప్రభాకర్, మాజీ వార్డుమెంబర్ ఆకుల ఆంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం..పర్యావరణాన్ని కాపాడుకుందాం



ముప్పారంలో మొక్కలు నాటుతున్న ఎంపిడిఓ చంద్రశేఖర్

**అల్లాదుర్గం, జూలై 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముప్పారం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం నందు మంజూరైన పండ్ల తోటల మొక్కలు నాటే కార్యక్రమాన్ని బుధవారం ఎంపిడిఓ చంద్రశేఖర్ అధికారులతో కలిసి నాటారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యకమంలో ఎంపిఓ, ఏపిఎం, పంచాయతీకార్యదర్శి,ఫీల్డ్‌అసిస్టెంట్, ఉపాధిహామి కూలీలు పాల్గొన్నారు.

## బోనాల జాతర కరపత్రిక ఆవిష్కరణ

**సదాశివపేట, జూలై 9(ప్రభాతవార్త):**

పట్టణంలోని శ్రీమహంకాళి మాత 29వ వార్షికోత్సవం, బోనాల జాతర కరపత్రికను బుధవారం కాంగ్రెస్ నాయ కులు పులిమామిడి రాజు ఆవిష్కరించి ఆలయ కమిటీ సభ్యులకు అంద జేశారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ బోనాలను సూచించిన సమయానికి ఏర్పాటు చేయాలని, మహిళలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, కళాకారుల నృత్య ప్రదర్శనలు, జోగిణి బృందం వారిచే బోనాల కార్యక్రమం, పోతురాజుల విన్యాసాలు, ఒగ్గు డప్పు కళాకారులను ఏర్పాటు చేయాలని ఆలయ కమిటీ వారికి సూచించారు. ఆదివారం అమ్మవారికి తెల్లవారు జామున మేలుకొలుపు, ప్రతేక అభిషేకము, అలంకరణ నిర్వహించబడును. శ్రీ మహంకాళి మందిరం నుండి దుర్గాభవాని మందిరం వరకు బోనాల ఊరేగింపు కార్యక్రమం అంగరంగవైభవంగా నిర్ణయించడం జరుగుతుందన్నారు. ఇట్టి బోనాల ఉత్సవాల కార్యక్రమంలో భక్తులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నల్ల సుధాకర్, చాపల హనుమంతు, నల్ల శంకర్, జనార్ధన్, వైద్యం మల్లేశం, బంటు మహేష్, పి.ఎం.ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## 109 సర్వేనెంబర్ రైతులు ధైర్యంగా ఉండండి: ఎమ్మెల్యే

**గుమ్మడిదల జూలై 9(ప్రభాతవార్త) :** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 109 భూ సమస్యలపై బాధిత రైతులు బుధవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. భూమి సంబంధించి ఎదురవుతున్న సమస్యలు, న్యాయం కోసం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మీకు నేనే అండగా ఉంటాను. ధైర్యంగా ఉండండి. సమస్య పరిష్కారానికి బాధ్యతగా ముందుంటాను" అని భరోసా ఇచ్చారు. అధికారులు, సంబంధిత శాఖలతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోమాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మద్దుల బాల్ రెడ్డి,నక్క వెంకటేష్ గౌడ్,దేవేందర్ రెడ్డి, సత్యనారాయణ, వాసుదేవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు, కుంటి మల్లేష్, భాస్కర్, జయపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, నారాయణ యాదవ్, బీరప్ప, దాసరి కృష్ణ, రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణానికి ఎంపిడిఓ శ్రీకారం



అల్లాదుర్గంలో గృహ నిర్మాణానికి శ్రీకారం చుడుతున్న ఎంపిడిఓ చంద్రశేఖర్

**అల్లాదుర్గం, జూలై 9, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అల్లాదుర్గంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎంపిడిఓ చంద్రశేఖర్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బసన్నగారి బలరాంతో కలిసి ఇండ్ల నిర్మాణానికి భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బలరాం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన ప్రతి హామిని ప్రభుత్వం అమలు చేస్తూ వస్తోందన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ప్రభాకర్, మండల వికలాంగుల సంఘం ఉపాధ్యక్షులు కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటకు బదులు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలి

**నర్సాపూర్ జూలై 9, ప్రభాతవార్త:** రైతులు పంట మార్పిడి దిశగా ప్రోత్సహించడానికిగాను వరి పంటకు బదులు ప్రత్యామ్నాయ పంటలను వేసుకోవాలని నర్సాపూర్ వ్యవసాయ శాఖ ఏడిఏ సంధ్యారాణి అన్నారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలోని రైతు వేదికలో జాతీయ ఆహార మరియు పోషక భద్రత పథకం కింద పలువురి రైతులకు మినుములు, జొన్నల మినీ కిట్లు వ్యవసాయ శాఖ ద్వారా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఏడిఏ సంధ్యారాణి మాట్లాడుతూ రైతులు పంటల మార్పిడి ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. రైతులు వేసిన పంటని వేస్తూ తక్కువ దిగుబడి వస్తూ నష్టపోవడం కంటే ప్రత్యామ్నాయ పంటలైన పప్పు దినుసులు, చిరుధాన్యాల పంటలు వేసుకోవాలన్నారు. చిరుధాన్యాల పంటలు వేసుకోవడంతో తక్కువ పెట్టుబడితో అధికంగా లాభాలు పొందాలని ఆమె సూచించారు. వేసిన పంట వేయడం వల్ల భూసారం తగ్గిపోయి పంటల్లో దిగుబడి తక్కువ వస్తుందని, రైతులు చిరుధాన్యాలు, పప్పు దినుసుల పంటలతో రైతులకు అధిక లాభాలు వచ్చి ఆర్థికంగా ఎదుగుతారని ఏడిఏ సంధ్యారాణి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దీపిక, నర్సాపూర్ ఏఈఓ మోహన్ రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు

**జహీరాబాద్, జూలై 9, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు జన్మదినాన్ని పురష్కరించుకుని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో బుధవారం బిఆర్ఎస్ నాయకులు మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు నామ రవికిరణ్, తంజీం, మహ్మద్ యుసుఫ్, మహమ్మద్ యాకూబ్, బండి మోహన్, అబ్దుల్లా, పురుషోత్తంరెడ్డి, గణేష్ అప్పిరాజు, ఆశమ్, జుబేర్,వహీద్, ఇబ్రహీం, అలీమ్, సలీం, అశోక్‌రెడ్డి, ప్రవీణ్, చింటూ, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## చౌటకూరు తహసీల్దార్‌గా అనుదీప్

**చౌటకూరు, జూలై 9, ప్రభాతవార్త:** చౌటకూరు మండల తహసీల్దార్‌గా అనుదీప్‌ను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య బుధవారం ఉత్తర్వులు జారీ చేవారు. డీటీసీఎస్ నయబ్ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న అనుదీప్‌ను తహసీల్దార్‌గా చౌటకూరు మండలానికి బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు. ఇంతవరకు తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన సంధ్యరాణిని బదలీ చేస్తూ అనుదీప్‌కు బాధ్యలు అప్పగిస్తూ కలెక్టర్ ఉత్వర్వులు జారీ చేశారు.

## పాఠశాలలో మొక్కలు నాటిన కళాశాల బాధ్యులు

**కంది, జూలై 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఇప్పలగడ్డ తండాలోని ఎంపిపిఎస్ పాఠశాలలో బుధవారం హైద్రాబాద్‌లోని బేగంపేటలోని సెయింట్ ప్రాన్స్ కళాశాల ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలని ప్రధానోపాధ్యాయులు మధు పేర్కొన్నారు. కార్యక్రమంలో సెయింట్ ప్రాన్సిస్ కళాశాల ప్రతినిధి సౌజన్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముక్తాపూర్ పాఠశాలకు టివి బహూకరణ

**నాగల్‌గిద్ద, జూలై 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముక్తాపూర్ గ్రామంలోని ఎంపిపిఎస్ పాఠశాలకు ఖమ్మం జిల్లా నివాసి అడప అనిల్ కుమార్ బుధవారం 26వేల రూపాయల విలువ గల 43 ఇంచుల టీవిని బహుకరించారు. పాఠశాలలో స్మార్ట్ తరగతుల దృష్టా విద్యార్థుల విద్యా ప్రమాణాలను దృష్టిలో పెట్టుకుని టివిని అందచేసినట్లు అనిల్‌కుమార్ వివరించారు. ఖమ్మం జిల్లా వాసి ముక్తాపూర్ విద్యార్థుల విద్యాభివృద్దికి టివిని అందించడం ఆనందంగా ఉందని మండల విద్యాధికారి మన్మద కిషోర్ ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబుశెటి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాణిక్‌రావు పాటిల్, ఉపాద్యాయులు లింగమశ్వర్, సంగమేశ్వర్, ఎంఆర్‌పిలు, రాఘవేందర్ గౌడ్, గ్రామ యువకులు జ్ఞానేశ్వర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తి పంటను పరిశీలించిన అధికారులు

**అల్లాదుర్గం, జూలై 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముప్పారం గ్రామంలో రైతులు సాగు చేసుకుంటున్న పత్తి పంటను వ్యవసాయ విస్తీర్ణ అధికారి వి.రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఈఓ రాజు మాట్లాడుతూ పత్తిపంటపైన ఉన్న రసం పీల్చే పురుగు నివారణకు పసుపు రంగు జిగురు ఆట్టలు ఎకరానికి 10 నుంచి 12 వరకు ఏర్పాటు చేసుకోవాలని, రసం పీల్చే పురుగులు పసుపు రంగు ఆకర్షణకి చిగురు పట్టాల పైకి వచ్చి అతుక్కుని మృత్యువాత పడతాయన్నారు. ఏసి పేట్ 3వందల గ్రాములు, విప్రో నిల్ 4వందల నుంచి 6వందల గ్రాముల మందును 2వందల లీటర్ల నీటిలో కలిసి పిచికార చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతులు నాగరాజు, వీరేశం, బాల్య నాయక్ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం అందజేత

**పాపన్నపేట, జూలై 9, ప్రభాతవార్త :** వ్యవసాయ పొలం వద్ద కరెంట్ షాక్తో మరణించిన రైతుకు రూ.5 లక్షల పరిహారం మంజూరి చేస్తూ జోనల్ సీఇ బాలస్వామి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. మండలం కేంద్రమైన పాపన్నపేటకు చెందిన బట్టి బాలయ్య ఈ యేడు మార్చి 23న పొలం వద్ద, బోరుమోటర్ కరెంట్ షాక్ తగలడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు కాగా, అతని భార్య కిష్టమ్మ కు రూ.5 లక్షలు మంజూరి చేశారు. ఇందులో రూ.50 వేల నగదు,రూ.4.50 లక్షలు ఫిక్స్ డిపాజిట్ రూపంలో అంద జేయనున్నట్లు తెలిపారు.

## తెలంగాణ సాంస్కృతిక సారథి కళా ప్రదర్శనలు

**సదాశివపేట, జూలై 9 (ప్రభాతవార్త):** 'ఇందిరా మహిళా శక్తి సంబరాలు' కార్యక్రమంలో భాగంగా సదాశివపేట మండలం చందాపూర్, పెద్దాపూర్ గ్రామాలలో పొదుపు సంఘాల మహిళలకు ఆటపాట మాట ద్వారా అవగాహన కల్పించారు. ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు ప్రత్యేకంగా మహిళల కోసం అందిస్తున్న సంక్షేమ పథకాలు, స్వశక్తితో మహిళల ఎదుగుదలకు అందిస్తున్న ప్రోత్సాహకాన్ని కళాత్మకంగా కళాకారులు కళాప్రదర్శనలు ఇచ్చారు. వడ్డీ లేని రుణాలు అందిస్తూ మహిళలకు వ్యాపారాలు చేసే విధంగా, పెట్టుబడులు పెట్టి ప్రభుత్వంలో భాగస్వామ్యం చేస్తూ మహిళలను ఆర్థికంగా ఎదిగేవిధంగా ప్రోత్సహిస్తున్న విధానాన్ని కళాకారులు పాటల ద్వారా వివరించారు. కార్యక్రమంలో సదాశివపేట ఎపిఎం నర్సింలు, సిసి రవి, గ్రామాలలోని వివో లీడర్ల తో పాటు ఆయా గ్రామాల మహిళా సంఘాల సభ్యులందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి కళాకారుల బృందం టీం లీడర్ ఆయిదాల సునీల్, నీరుడు దుర్గేష్, సంబరబోయిన మల్లేష్, ఏర్పుల వినేష్, పటేల్ సంధ్యా, గౌని శంకర్, భామిని నవీన్ కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా ఎబివిపి ఆవిర్భావ దినోత్సవం

**పాపన్నపేట, జూలై 9, ప్రభాతవార్త :** విద్యకు అండ విద్యార్థికి అండ దండ దేశ పునః నిర్మాణమే తమ ఎజెండా అని ఏబీవీపీ నాయకులు వికాస్, నితిన్ ప్రవీణ్, విగ్నేష్ అన్నారు. బుధవారం ఏబీవీపీ 77వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని పాపన్నపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులతో కలిసి మొక్కలు నాటారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై నిరంతరంగా పోరాడే ఏకైక ఆర్గనైజేషన్ ఏబీవీపీ అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ నర్సింలు. అధ్యాపకులు శ్రీనివాస్. ప్రవీణ్. జె.శ్రీనివాస్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న దృశ్యం

# బుధేరా గ్రామాన్ని సందర్శించిన రెవెన్యూ అధికారులు

## వేద పాఠశాలకు స్థలం ఇచ్చేది లేదని అధికారులకు స్పష్టం చేసిన గ్రామస్థులు

**మునిపల్లి, జూలై 9(ప్రభాతవార్త):** మునిపల్లి మండలం బుధేరాలోని సర్వేనెంబరు 30లోని కోలుకుంది సరస్వతికి చెందిన రెండెకరాల భూమిని ఝరాసంగెం మండలం బర్దీపూర్ మహారాజ్ కబ్జాకు యత్నించడంపై మూడు రోజులుగా 'వార్త' దిన పత్రికలో వస్తున్న కథనాలకు స్పందించి రెవెన్యూ అధికారులు బుధవారం కబ్జాకు గురైన స్థలాన్ని సందర్శించారు. ఆర్ఐ సభాష్, సర్వేయర్ సునీతలు పట్టాదారు సరస్వతి, బుధేరా గ్రామస్థులతో మాట్లాడారు. ఇక్కడ వేద పాఠశాలకు స్థలం అవసరపడుతుందని పంచనామా పత్రాలపై సంతకం చేయాలని వారు సరస్వతి కుటింబీకులను కోరారు. తమ ప్రాంతానికి వేద పాఠశాలతో ఒరిగేదేమి లేదని, వేద పాఠశాల ఇక్కడ నిర్మించవద్దని గ్రామస్థులు స్పష్టం చేశారు. సరస్వతి కుటుంబం ఆ భూమిని నమ్ముకుని బతుకుతున్నారని తెలిపారు. ఇరవై సంవత్సరాలుగా ఇక్కడ వ్యవసాయం చేసకుంటున్నామని, 2013లో తన భూమిలో కొంత భాగం జాతీయ రహదారి విస్తరణలో పోయిందన్నారు. తన భూమి డాక్యుమెంట్లు పరిశీలించి మూడు లక్షల రూపాయల నష్టపరిహారం అధికారులు తమకు చెల్లించారన్నారు. ఇపుడు తన భూమిని తనకు దక్కకుండా కబ్జా చేయడానికి బర్దీపూర్ మహారాజ్ యత్నిస్తున్నారని ఆమె భోరున విలపించారు. బుధేరాకు గత సంవత్సరం మంజూరి అయిన నర్సింగ్ కళాశాల సర్వే నెంబరు 29 లో నిర్మించ తలపెడితే తమ భూముల్లో నిర్మించవద్దని మంత్రి దామోదర రాజనర్సింహ్మను రైతులు వేడుకున్నారు. రైతులు స్వచ్ఛందగా ఇస్తే తప్ప బలవంతగా భూములు తీసుకోవద్దని బుధేరాకు మంజూరైన నర్సింగ్ కళాశాల అందోల్ నియోజకవర్గంలోని ఇతర ప్రాంతానికి తరలించారన్నారని ఈ సందర్భంగా గ్రామస్థులు గుర్తు చేశారు. తాము వేద పాఠశాలకు స్థలం ఇవ్వబోమని, బర్దీపూర్ మహారాజ్ తమ భూమిని కబ్జా చేయకుండా చూడాలని వారు కోరారు. అధికారులు వారికి నచ్చజెప్పడానికి ప్రయ త్నించగా వారు ససేమిరా అనడంతో అక్కడినుంచి వెళ్లిపోయారు. తన పలుకుబడిని ఉపయోగించి దత్తగిరి మహారాజ్ రికార్డులను తారుమారు చేయించే ప్రమాదం వుందని గ్రామస్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సరస్వతికి న్యాయం చేయాలని లేని యెడల ఆందోళన చేపడ్తామని వారు హెచ్చరించారు.